Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

శనివారం, ఆగస్టు 16, 2025 | సంపుటి - 20 | సంచిక 315 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

మరో వందమందికి తీవ్ర గాయాలు

కొనసాగుతున్న సహాయక చర్యలు



శ్రీనగర్ : జమ్ముూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. 2



## రాహుల్‌కు కనీస అవగాహన లేదు

ఓట్ల చోరీ జరిగితే బిజెపి సీట్లు ఎందుకు తగ్గుతాయి

ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి

తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది

కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు

హైదరాబాద్ : ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు- వచ్చేవా భాజపాకు 240 ఎంపీ సీట్లు- మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. 2లో

## తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్

హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకా విష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న

మిగతా 2లో



ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు

# మిషన్ సుదర్శన్ చక్ర

రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం

యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన

దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు

ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి.. ప్రసంగించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని.. ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జిఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మిగతా 2లో





## ఇందిరమ్మ ఇంటికి 5లక్షల రూపాయల సాయం

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ

సిద్దిపేటలో జెండా ఆవిష్కరన సభలో పొన్నం

సిద్దిపేట : ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. 2లో




## ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న బస్సు

ప్రమాదంలో పదిమంది దుర్మరణం

కోల్‌కతా : స్వాతంత్ర్య దినోత్సవం రోజున విషాద ఘటన చోటు- చేసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక జాతీయ రహదారి 19లోని నాలా ఫెర్రీ ఘాట్ వద్ద ఈ ఘటన చోటు- చేసుకుంది. శుక్రవారం వేకువజాము బర్ధమాన్ నుంచి దుర్గాపూర్ వెళు న్న ప్రైవేట్ ప్యాసింజర్ బస్సు ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక వైపు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులు మృతి చెందగా.. 35 మందికి గాయాలయ్యాయి.

మిగతా 2లో



## సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత

రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాంతో పరిపాలన

అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం

3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం

25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ

తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు

డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..

గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్

హైదరాబాద్ : సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వకీరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. 2లో



## రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం

ఎపికి పెట్టుబడుల వెల్లువ

గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం

గత ప్రభుత్వం ఎపి బ్రాండ్‌ను నాశనం చేసింది

రూ.10 వేల కోట్లతో తల్లికి వందనం' తీసుకొచ్చాం.

40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

గిరిజన గూడాలకు వేయికోట్లతో రోడ్ల అభివృద్ధి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎం చంద్రబాబు 11లో



## దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్ : దొంగ ఓట్లపై రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సింగిల్ బెడ్ రూం ఉన్న ఇంట్లో 45 మంది ఓటర్లా? అని విస్మయం వ్యక్తం చేశారు.

మిగతా 2లో



## శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు

ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కెటిఆర్

హైదరాబాద్ : శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు.

మిగతా 2లో

# కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు- చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

# తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి. జిల్లా కేంద్రాల్లో మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. హైకోర్టులో చీఫ్ జస్టిస్ జెండా ఎగురేశారు. ఈకార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయల సాయం

అనంతరం పోలీసుల గౌరవ వందనం మంత్రి పొన్నం స్వీకరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరుతుందన్నారు. ఆర్టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని ప్రకటించారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామని, రైతు రుణమాఫీ పూర్తి చేశామని, రాజీవ్ ఆరోగ్యశ్రీని 5 నుంచి 10 లక్షాలకు పెంచుకున్నామని, అదనపు చికిత్సలు యాడ్ చేశామని, ధనవంతులకి పరిమితమైన సన్న బియ్యం ప్రతి ఒక్కరికి 6 కిలోల చెప్పిన దేశంలో తెలంగాణ మాత్రమే అందిస్తుందని కొనియాడారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, సన్నవడ్లకు 500 బోనస్ మద్దతు ధర కల్పిస్తున్నామని, ఈ నెలలో ఇదే జిల్లాలో ఉన్న నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకుంటు-న్నామని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని పొన్నం సూచించారు. చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారన్నారు. సోలార్ బస్సులు, ఇందిరా క్యాంటీన్‌లకు యజమానులుగా మహిళలు ఉండేలా ఆర్థిక వృద్ధి చెందేలా సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నామని, వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటేలా కార్యక్రమాలు చేపడుతున్నామని, గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే దిశగా పనులు వేగంగా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. జిల్లాను రోడ్లు, మౌలిక వసతులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ముందుంచుతామని, వైద్య శాఖ తరుపున పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు ద్వారా చికిత్స అందిస్తున్నామని, హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ- ఇంజనీరింగ్ కాలేజీ నిన్ననే తరగతులు ప్రారంభం చేసుకున్నామని, ఎఐ ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య బోధన జరుగుతుందని పొన్నం వివరించారు. త్వరలో హుస్నాబాద్ కేంద్రంగా కబడ్డీ అకాడమీ తీసుకొస్తున్నామని, గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచుకోవడంతో పాటు- నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, మహిళా, శిశు సంక్షేమ శాఖల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సఖి కేంద్రాలు, చేనేత, జౌళి కేంద్రాలు చేనేతలకు ప్రభుత్వం అండగా ఉంటూ చేనేత వస్త్రాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని, పట్టణ పెదకరిక నిర్మూలన ద్వారా సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మండట కేంద్రాలలో ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఈత, 5 లక్షల తాటి మొక్కలు పెంచేలా చర్యలు తీసుకుంటు-న్నామని, గ్రామాల్లో ఎవెన్యూ ఎ÷-లాంటేషన్ కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు-చేయడంతో పాటు- ఎవరైనా మత్తు బానిస అవుతుంటే 1908 కి కాల్ చేయాలని పొన్నం సూచించారు. తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ భవిష్యత్ బాగుండాలంటే ప్రతి తెలంగాణ బిడ్డ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, పోలీస్ కమిషనర్ అనురాధ, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

## 25మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు

వరంగల్,ఆగస్ట్15 : రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారు ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. వరంగల్ నుంచి తొర్రూరు వైపుకు వెళ్తున్న బస్సుని వరంగల్ వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 25మందికీ ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్ లో సుమారు 44 మంది ప్రయాణికులు వున్నట్టు-ప్రాథమిక సమాచారం. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులను 108లో చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు. లారీ క్యాబిన్లో లారీ డ్రైవర్ ఇరుక్కుపోయాడు. జెసిబి సహాయంతో లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటకు తీశారు. సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికుల హాహాకారాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది.

# తిరుమలలో పెరిగిన రద్దీ

తిరుమల,ఆగస్ట్15 : వారంతపు సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు పూర్తిగా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులకు 24 గంటల సమయం పడుతుంది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోవడంతో భక్తులను ఆక్టోపస్ భవనం నుంచి తితిదే క్యూ లైన్లలోకి అనుమతిస్తోంది. స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు తితిదే సిబ్బంది అన్నప్రసాదాలు, నీరు, పాలు అందిస్తున్నారు.

## ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు

# మిషన్ సుదర్శన్ చక్ర

దీనికిముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ .... ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్య్రం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోదీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు- కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు- వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు- కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు- చెప్పారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు. స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జీఎస్టీలో మార్పులు తెస్తామని అన్నారు. భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోదీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు- వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోదీ అన్నారు.

# రాహుల్‌కు కనీస అవగాహన లేదు

ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు- గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యునిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగు తున్నాయని ఆరోపించారు. మైనారిటీ-లు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న బస్సు

ప్రయాణికులంతా బిహార్ వాసులని తెలిసింది. వీరంతా గంగా నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి తిరిగి వెళ్తున్నారు. ఈ ప్రమాద సమయంలో మొత్తం 45 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు. చనిపోయిన వారిలో ఎనిమిది మంది పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. అలాగే గాయపడ్డ వారిలో ఆరుగురు పిల్లలు ఉన్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లాలోనూ ఇవా(శుక్రవారం) ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ట్రక్కును కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బాగ్నాడి పోలీస్ స్టేషన్ పరిధి చిర్చారి గ్రామం సమీపంలో ఈ ఘటన చోటు- చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. 25 నుంచి 34 ఏళ్ల మధ్య వయస్సు గల ఏడుగురు స్నేహితులు.. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి అంతర్రాష్ట్ర పర్యటనకు బయలుదేరారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న తర్వాత.. ఛత్తీస్‌గఢ్ మీదుగా ఒడిశాలోని పూరికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసుల దర్యాప్తులో తేలింది. డ్రైవర్ నిద్రలోకి జారుకోగానే వాహనం డివైడర్‌ను దూకి ఎదురుగా ఉన్న లేన్‌లోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్‌కు చికిత్స అందిస్తున్నారు.

# దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

ఓట్ల దొంగతనం జరిగిందని తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని ఆయన తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను పథకం ప్రకారం తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందన్నారు. మహారాష్ట్ర పార్లమెంటు-ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, దీంతో వారి కళ్ళలో కనిపిస్తున్న ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలన గుర్తు వస్తున్నదని ఆయన తెలిపారు. కులగణన చేసి బిసి బిల్లు తీసుకుని రావడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టమైందన్నారు. కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే దేశానికి స్వాతంత్యం÷-ర రావడం అంత తేలికైన పనేమి కాదన్నారు. బ్రిటిష్ పాలకుల అడుగులకు మడుగులు వత్తారని, స్వాతంత్యం÷-ర వద్దు అని అన్నారని ఆయన బిజెపి నాయకులనుద్దేశించి విమర్శించారు. స్వాతంత్య్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకుడు, మాజీ ఎంపి వి. హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది.మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్య్రం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ-పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. 'పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని సీఎం తెలిపారు. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు-బడి సాయం అందించాం. పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు-చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు- వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీ-డీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు- సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు- ఆదా అయ్యింది. ఇటీ-వలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు- సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేదించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు.

# నీటి వాటాల విషయంలో రాజీలేదు

**కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం**

**హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ**

**కాళేశ్వరంతో అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం**

**గోల్కొండ కోటపైనుంచి సిఎం రేవంత్ ప్రసంగం**



హైదరాబాద్ : కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరి–కై–నా ఇచ్చేదన్నారు. ఎవరెన్నీ కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ– పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురిసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేదుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు.. ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు–. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷–లాన్, సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు–. గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు–, వడ్డీలకు 88 వేల 178 కోట్లు– అలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.

## ఎర్రకోట వద్ద స్వాతంత్య్ర వేడుకలు

### వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే

న్యూఢిల్లీ,ఆగస్ట్15 : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయితే, రాహుల్, ఖర్గేలు ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ పార్టీనుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ తన పోస్టులో.. 'ఈ స్వేచ్ఛ మన స్వాతంత్య్ర సమర యోధుల త్యాగాల ఫలితం. ఇది స్వాతంత్య్రం మాత్రమే కాదు.. నిజాయితీ, సమానత అనే పునాదిపై న్యాయం నిలిచేలా.. అద్భుతమైన భారత్‌ను నిర్మించాలనే సంకల్పం కూడా. ప్రతీ హృదయం గౌరవంతో, సోదరభావంతో నిండి ఉండాలి. ఈ అమూల్యమైన వారసత్వ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు. ఖర్గే తన పోస్టులో.. 'మన ప్రజాస్వామ్యం ప్రతిష్టాత్మకంగా భావించే స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి స్వాతంత్య్ర దినోత్సవం ఒక పవిత్ర సందర్భం' అని రాసుకొచ్చారు.

## ఎందరో యోధులు చేసిన పోరాట ఫలం స్వాతంత్రం...

### డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వనాఇమ్రాన్




వరంగల్, హన్మకొండ జిల్లా : శుక్రవారం రోజున హన్మకొండ జిల్లాలో నాయీమ్నగర్‌లో నారాయణ కార్పొరేట్ విద్య సంస్థలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగినవి, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా వరంగల్ జోనల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వనాఇమ్రాన్ హాజరై పతకవిష్కరణ చేశారు, అనంతరం మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర కోసం పోరాడిన మహానుభావులు త్యాగాలను స్మరించుకుంటే దేశానికి తలమా నికంగా ఎదగాలన్నారు, అనంతరం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్బంగా దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన స్వాంస్కృతిక ప్రదర్శనలు అహుతులను అల రింపజేసాయి, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి అలేఖ్య, కో ఆర్డినేటర్ సాయి కృష్ణ, శ్యామల, లక్ష్మాతి, శ్రవణ్, అకాడమిక్ డిన్ రాజశేఖర్ సి ఓ బ్రాంచ్ అకాడమక్ డిన్ సంపత్, ఏ ఓ ఎండి ఆదిల్, వైస్ ప్రిన్సిపాల్ అనూష, కరుణశ్రీ,అకౌటెంట్ సామ్రాట్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యర్థులు పాల్గొన్నారు.

## పార్టీ మార్పు ఊహాగానాలు మాత్రమే

### ప్రచారాలను తిప్పికొట్టిన పైలట్ రోహిత్ రెడ్డి

వికారాబాద్,ఆగస్ట్15 : పార్టీ మార్పుపై మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి క్లారిటీ– ఇచ్చారు. తాను పార్టీ మారుతానని వస్తున్న పుకార్లను నమ్మొద్దంటూ తాండూరు మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో తనపై వస్తున్న వార్తలను ఖండించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు తనపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారన్నారు. గువ్వల బాలరాజును తానే పంపించానని మరికొందరి ఎమ్మెల్యేలను బీజేపీలోకి తీసుకెళ్తానన్నది అవాస్తవమన్నారు. బీజేపీ తనపై ఎన్ని కుట్రలు చేసిన వారికి లోంగలేదని స్పష్టం చేశారు. సొంత లాభంకన్న తాండురు అభివృద్ధి ముఖ్యమన్నారు. బీఆర్ఎస్‌లో సైనికుడిలా పనిచేస్తానని చెప్పారు.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. త్వరలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులతో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు– తెలిపారు. ఇటీవల అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే, ఆ షాక్ నుంచి బీఆర్ఎస్ పార్టీ తేరుకోక ముందే తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి కారు పార్టీకి రాజీనామా చేసి త్వరలోనే బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటు–న్నట్లు–గా వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి.

## శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీ–డీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటు–న్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీ–ఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ–లతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ– అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ : స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగాయి. ఆర్ట్స్ కళాశాల భవనంపై మువ్వన్నెల జెండాను ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు ప్రొఫెసర్ కుమార్ తో పాటు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితెందర్ కుమార్ నాయక్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం నివాళులర్పించారు. అనంతరం ఓయూ క్యాంపస్, అనుబంధ కళాశాలల నుంచి వచ్చిన ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, ఓయూ సెక్యూరిటీ గార్డ్స్ గౌరవ వందనాన్ని ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం స్వీకరించారు. దేశభక్తి గీతాలు, నృత్యాలు, ఫ్లాష్ మాబ్ తో విద్యార్థులు ఆర్ట్స్ కళాశాల ప్రాంగణాన్ని ఉర్రూతలూగించారు. కార్యక్రమానికి హాజరైన ఆయా విభాగాల డీన్లు, ప్రిన్సిపల్స్, డైరెక్టర్లు, అధ్యాపకులు, బోధన, బోధనేతర సంఘాల ప్రతినిధులు, సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం ఆర్ట్స్ కళాశాల వేదికగా ప్రసంగించారు. దేశ, రాష్ట్ర ప్రగతిలో విశ్వవిద్యాలయాలు క్రియాశీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. పరిశోధనల ద్వారా సమస్యల పరిష్కారం దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం దేశ వ్యాప్తంగా తనదైన గుర్తింపు దక్కించుకుంటోందన్న ప్రొఫెసర్... స్వదేశీ పరిజ్ఞానంతో చిప్ డిజైన్ ద్వారా అరుదైన ఘనత దక్కించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ సహా ఆధునిక సాంకేతిక విద్యలోనూ ఓయూ ముందుందని అన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం పురోగమిస్తుందని.... 2047 నాటికి దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందని ఆకాంక్షించారు. డిజిటల్ రంగంలో దేశం అనూహ్యంగా పురోగమిస్తుందని.... రానున్న కాలంలో 100 శాతం డిజిటలైజేషన్ సాధిస్తుందని అన్నారు. వందేమాతర ఉద్యమం మొదలు ఎన్నో జాతీయ ఉద్యమాలకు ఓయూ వేదికగా నిలిచిందని.... మాజీ ప్రధాని శ్రీ పీవీ నరసింహ్మారావు సహా ఎంతో మంది మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

## కన్నకొడుకును చంపిన తల్లి

### వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్నాడని దుశ్చర్య

మెదక్,ఆగస్ట్15 : మెదక్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది.. వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని 25 ఏళ్ళ కన్న కొడుకుని తల్లి చంపేసింది. హత్యకు ప్రియుడు సైతం సహకరించారు. 9 నెలల తర్వాత అహ్మద్ పాషా (25) హత్య కేసును పోలీసులు ఛేదించారు. తూప్రాన్ (మం) వెంకటాయపల్లిలో ఘటన చోటు చేసుకుంది. యువకుడి మృతిపై ఎలాంటి ఫిర్యాదు రాకపోవడంతో 9 నెలలుగా విషయం బయటపడలేదు. పోలీసులు వివిధ చోట్ల మృతుడి పోస్టర్లు అంటించడంతో ఓ వ్యక్తి గుర్తుపట్టి పోలీసులకు వివరాలు అందించారు. ఆ వ్యక్తి వివరాల ఆధారంగా తల్లిని విచారించగా బాగోతం బయటపడింది. పోలీసుల కథనం ప్రకారం.. గతేడాది నవంబర్ 23న తూప్రాన్ పరిధిలోని హల్దీ వాగులో ఓ వక్తి శవం బయటపడింది. ఎవరో మర్డర్ చేసినట్లు– అనుమానం వ్యక్తం చేశారు. దీంతో కేసు నమోదు చేసి ఆ వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. మృతుడికి సంబంధించిన ఫొటోలు వైరల్ చేశారు. పోలీసులకు కొన్ని సాంకేతిక ఆధారాలు దొరికాయి. వెంకటాయపల్లికి చెందిన 25 ఏళ్ల అహ్మద్ పాషాగా గుర్తించారు. ఎవరు చంపారు అనే కోణంగా దర్యాప్తు చేశారు.

## పాలమూరులో ఆసక్తికర సన్నివేశం

### జెండా ఆవిష్కరణలో జూపల్లితో పాల్గొన్న అరుణ

మహబూబ్‌నగర్,ఆగస్ట్15 : స్వాతంత్య్ర దినోత్సవం వేడుకల్లో ఆసక్తికర సన్నివేశం చోటు–చేసుకుంది. ఒకే వేదికపై రాజకీయ ప్రత్యర్థులు కలిశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. బీజేపీ ఎంపీ డీకే అరుణలు ఒకే వేదికపై కనిపించారు. గతంలో ఈ ఇద్దరూ కాంగ్రెస్ కేబినెట్‌లో మంత్రులుగా పనిచేశారు. జెండా ఆవిష్కరణ, ప్రోటోకాల్ విషయంలో పలు సందర్భాల్లో ఇద్దరి మధ్య వివాదాలు చెలరేగాయి. మంత్రి హోదాలో జూపల్లి మహబూబ్ నగర్‌లో జెండా ఆవిష్కరణ చేయగా.. ఎంపీ హోదాలో డీకే అరుణ స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్నారు.జూపల్లి కృష్ణారావు తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు. కొల్లాపూర్ నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి.. ప్రస్తుతం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నారు. మరోవైపు డీకే అరుణ తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకురాలు. గద్వాల నియోజకవర్గం నుంచి 2004 నుంచి 2018 వరకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో స్థానం పొంది జిల్లా తరఫున రాష్ట్ర మంత్రివర్గంలో చోటు–పొందిన తొలి మహిళా నేతగా నిలిచారు. ప్రస్తుతం 2024లో మహబూబ్ నగర్ ఎంపీగా ఉన్నారు. పునర్వ్యవస్థీకరణకు ముందు ఇద్దరూ మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వారే.

## గాంధీలది త్యాగాల చరిత్ర

### బిజెపికి అలాంటి చరిత్ర లేదు: జగ్గారెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్15 : స్వాతంత్య్ర ఉద్యమం సమయంలో బిజెపి పాత్ర ఏమీ లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పూర్వికులను అడిగితే వాస్తవాలు ఏమిటో చెబుతారని ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఏఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై విమర్శలు చేయడమే లక్షంగా పెట్టుకున్నారని బిజెపి నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్యాగాల గురించి తెలియని బిజెపి నాయకులు త్యాగాల కుటుంబంపై నిందలు వేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. ధర్మం గురించి మాట్లాడే బిజెపి నేతలకు వారసత్వం గురించి తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కుటుంబం కాశ్మీర్‌లోని బ్రాహ్మణ కుటు–ంబానికి చెందిన వారన్నారు. సోనియా, రాహుల్ గాంధీలకు ఉన్న గొప్ప గుణం బిజెపి నేతల్లో ఎవరికైనా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. దేశ ప్రజలు గతంలో సోనియా గాంధీని ప్రధానిని చేయాలన్న భావనతో కాంగ్రెస్‌ను గెలిపిస్తే, సోనియా గాంధీ ఆ పదవిని తీసుకోకుండా ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను నియమించారన్నారు. త్యాగాల గురించి మీకు తెలుసా? అని ఆయన ప్రశ్నించారు. తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోతే కొట్లాడుతానని జగ్గారెడ్డ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## దేశవ్యాప్తంగా స్వాతంత్య్ర వేడుకలు

### అభినందనలు తెలిపిన అమెరికా,రష్యా తదితర దేశాలు

న్యూఢిల్లీఆగస్ట్15 : దేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. 'నయా భారత్ ఇతివృత్తంతోఈ స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా, సింగపూర్, మాల్దీవుల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. తమ 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని సగర్వంగా నిర్వహించుకుంటున్న భారత ప్రజలకు అమెరికా ప్రజల తరఫున విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్యమైన యూఎస్‌ల మధ్య చారిత్రాత్మక సంబంధం కొనసాగుతోందని పేర్కొన్నారు. భారత్, అమెరికా సంబంధాలు ఎంతో దృఢమైనవని, ఇరు దేశాలు మరింత శక్తివంతమైన ఒప్పందాలను చేసుకోవడం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. న్యూఢిల్లీ సామాజిక ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక ఇతర రంగాల్లో విజయాన్ని సాధిస్తూ.. వేగవంతంగా ముందుకు సాగుతోందని, ప్రపంచ వేదికపై తగిన గౌరవం పొందుతోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంతో చురుకుగా వ్యవహరిస్తోం దన్నారు. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాల్లో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటు–న్నామని వివరించారు. భారత్‌కు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు. భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటు–న్నట్టు– ఇజ్రాయెల్ ఎంబసీ ఒక ప్రకటనలో పేర్కొంది. మాల్దీవులకు న్యూఢిల్లీ ఎల్లప్పుడూ విశ్వసనీయ అభివృద్ధి భాగస్వామిగా ఉంటుందని, ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి సంబంధాలు మరింత ముందుకు వెళ్లాలని కాంక్షిస్తున్నట్టు– మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు ప్రకటించారు. భారత ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలను సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ ప్రకటించారు. ఈ వారం ప్రారంభంలో న్యూఢిల్లీతో జరిపిన చర్చలు ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేశాయని , మరిన్ని దౌత్యసంబంధాల కోసం ఎదురు చూస్తున్నామని ప్రకటించారు.

# సంపాదకీయం

## ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!

క్లౌడ్ బర్స్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యుములో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యుములో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాల పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటుచేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20-25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు- చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు-, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిధిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణ మైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిధిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది. 2021-24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణమౌతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది.ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపి స్తున్నాయి. చెరువులను మాయం చేసిన పాపానికి ఇలా తయ్యారయ్యింది. ఇకపోతే మూసీ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది. పురానాపుల్ శ్మశాన వాటిక మునిగి పోయింది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఉమ్మడి ఎపిలో పలు ప్రాంతాలు మళ్లీ వరదలకు గురవుతున్నాయి. వివిధ జిల్లాల్లో చిన్నా పెద్దా జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న వరదలు, వానలు సకాలంలో కురవక పోవడం, క్లౌడ్ బరస్ట్‌లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసానికి నిదర్శనాలు. పాలకులు వీటిపట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావడం లేదు. అందుకే వీటి విధ్వంసానికి మనం బలవ్వాల్సిందే.

# రెండేళ్ల పాలనలో అప్పులు..పన్నులు



### రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు

సిద్దిపేట,ఆగస్ట్15 : మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయం లో హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిప్లేషన్ లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. రెండు నెలల నుంచి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ లో రెండు వేల కోట్ల భారం పడిందని, గతంలో 100 సర్వీస్ టాక్స్ ను 200 లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెహికిల్ సర్వీస్ టాక్స్ 400 నుంచి వన్ పర్సంటేజ్ కు పెంచారని, రోడ్ టాక్స్, మోటార్ సైకిల్ టాక్స్‌ను నాలుగైదు వేలకు పెంచారని అన్నారు. రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు- టాక్స్ వసూలు అయితే.. ఈ ఏడాది 6900 కోట్లు- మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు- అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీ లో సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్ లో టాక్స్ లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా మార్పు అని నిలదీశారు. ఆర్ అండ్ బి, పిఆర్ లో అన్యూటి మోడల్ లో రోడ్లు వేయాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలపై దొడ్డి దారిన భారం వేసి ఆ అప్పులు కడుతున్నారని, దీన్ని ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు హెచ్చరించారు. పండగలు వస్తే పాపం.. పండగకు ముందు వారం, పండగ తరువాత వారం ఆర్టీసీ ఛార్జీలు డబుల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పంచడం బందు చేసి, పెంచడం షూరు చేసిందని, మద్యం ధరలు రెండు సార్లు పెంచారని చెప్పారు. ప్రతి గ్రామానికి మద్యం షాపులు తెరుస్తున్నారని, భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా రేపో మాపో పెంచుతారని జోస్యం చెప్పారు. పేద ప్రజల రక్తమాంసాలు పీలుస్తారా అని ఢిల్లీకి డబ్బుల సంచులు మోయడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. తమ ఆర్ఆర్ టాక్స్ వల్ల రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ తగ్గిందని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.

# ఉన్నత చదువుల కోసం అమెరికాకు కవిత తనయుడు

**ఫామ్‌హౌజ్‌కు వెళ్లి తండ్రి ఆశీర్వాదం తీసుకున్న కవిత**

**కెసిఆర్ పిలుపుతో ఫామ్‌హౌజ్‌కు వెళ్లిన పలువురు నేతలు**

గజ్వేల్,ఆగస్ట్15 : తన కొడుకు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళుతున్న సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ మేరకు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం నాడు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. కవిత చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం ఇప్పించేందుకు కవిత అత్తింటివారితో కలిసి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజులపాటు- కవిత అమెరికాలో ఉండనున్నారు. కుమారుడిని అమెరికా యూనివర్శిటీ- లో జాయిన్ చేసి.. కొన్ని రోజులు ఆమె అక్కడే ఉండి.. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇప్పటికే కవిత పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత.. కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ బయలుదేరి వెళ్లనున్నారు. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ పార్టీలోని కీలక నేతలను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు రావాలని ఆదేశించారు. దీంతో కేటీ-ఆర్, హరీష్ రావులతోపాటు- పలువురు కీలక నేతలు ఇప్పటికే ఎర్రవల్లికి పయనమయ్యారు. మరికొద్ది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చించనున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నట్లు- తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ సమావేశాలు, కాళేశ్వరం ప్రాజెక్ట రిపోర్ట్ తదితర అంశాలపై చర్చించే అవకాశమున్నట్లు- సమాచారం. బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏప్రిల్‌లో వరంగల్ వేదికగా ఆ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ అనంతరం ఆ పార్టీ చీఫ్ కేసీఆర్‌కు ఆయన కుమార్తె కవిత లేఖ రాయడం.. ఆ లేఖ ఇటీ-వల బహిర్గతం కావడంతో.. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీలకు ఆయుధం దొరికినట్లు- అయింది. అంతేకాకుండా.. బీఆర్ఎస్ పార్టీలో లుకలుకలు ఈ లేఖ ద్వారా బహిర్గతమైనట్లు- అయింది. దీంతో కవితతో కేసీఆర్, కేటీ-ఆర్‌లు అంటీ-ముట్టనట్లు-గా వ్యవహరిస్తున్నారనే ప్రచారం సైతం సాగుతోంది. అలాంటి వేళ.. కవిత శుక్రవారం ఎర్రవల్లిలోని తన తండ్రి ఫామ్‌హౌస్‌కు చేరుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.



# మహిళలతోనే ఏదైనా సాధ్యం



**మహిళా సాధికారితకు బాబుపెద్దపీట**

**చెల్లితో రాఖీ కట్టించుకోలేని జగన్ విమర్శలా**

**స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవంలో లోకేశ్**

విజయవాడ,ఆగస్ట్15 : అద్భుతాలన్నీ మహిళలతోనే సాధ్యమవుతాయని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడేదని కొనియాడారు. ఆవకాయ పెట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే సాధ్యమవుతుందని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేసింది సీఎం చంద్రబాబేనని చెప్పారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిందీ సీఎం చంద్రబాబే అని వెల్లడించారు. మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారని వివరించారు. మహిళలను కించ పరిచేలా సీరియళ్లు, చిత్రాలు రాకుండా చట్టాన్ని తీసుకురావాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు.శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు- మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మహిళలకు ప్రత్యేక వర్సిటీ- ఏర్పాటు- చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని గుర్తు చేశారు. కొంత మంది మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు లోకేష్. అసెంబ్లీ సాక్షిగా తన తల్లిని అవమానించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత చెల్లితో రాఖీ కట్టించుకోని అన్న.. మహిళల గురించి మాట్లాడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తామని హెచ్చరించారు మంత్రి లోకేష్. గతంలో మద్యపాన నిషేధం చేస్తానని ఓ రాక్షసుడు చెప్పాడన్నారు. కానీ.. జే బ్రాండ్స్ తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీశారంటూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. తల్లి, చెల్లిని పట్టించుకోని వ్యక్తి.. ఇతర మహిళలకు న్యాయం చేస్తారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు గెలిస్తే.. సంబరాలు చేసుకున్నారంటూ జగన్‌పై మంత్రి లోకేష్ నిప్పులు చెరిగారు. తల్లి, చెల్లికి న్యాయం చేశాకే తన గురించి మాట్లాడాలని వారిని కోరుతున్నానంటూ వైసీపీ అగ్రనాయకత్వానికి లోకేష్ కియర్ కట్‌గా స్పష్టం చేశారు. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళలేనన్నారు. మహిళల అభ్యున్నతికి పాటు- పడుతున్నది టీడీపేనేనని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా అమలు చేసింది కూడా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆరే అని గుర్తు చేశారు.

# సమదృష్టి సాధ్యమా?

చరాచర ప్రకృతిలోని సకల జీవులను తనతో సమంగా భావిస్తూ, తనలో దర్శిస్తూ, ఇతరుల కష్టసుఖాలకు సహృదయంతో స్పందించేవారిని, పరమ యోగులుగా పరిగణిస్తాను' అంటాడు కృష్ణపరమాత్మ. వ్యక్తి ఎలాగైతే శరీరంలోని అవయవాలను తనవిగా భావిస్తూ అన్నిటినీ సమానంగా ఆదరిస్తాడో, అలాగే తన అంశ అయిన అన్ని జీవరాసులనూ పరమాత్మ సమంగానే చూస్తాడు. పరమాత్మలాగే పరమయోగులూ ప్రపంచంలోని ప్రతి జీవినీ సమదృష్టితో దర్శిస్తారు. జీవకోటీ శ్రేయస్కరమైన మార్గంలో తరించాలనీ తపిస్తారు. 'సమం పశ్యతి' అంటే సమదర్శనం. సృష్టిలో ఒకే విధంగా జనించని అందరినీ సమంగా దర్శించడం సాధ్యమా? ఒక్కొక్కరి బలాలు, బలహీనతలు వేరువేరుగా ఉంటాయి. అలాంటప్పుడు అం దరినీ సమదృష్టితో ఆదరించాలి అనడం వినడానికి బాగుంటుందేమో కాని ఆచరణలో సాధ్యమా? నిజానికది చూసేవారి దృష్టికోణమే కాని, చూడబడేవారికి సంబంధించినది కాదు! కాబట్టి అసాధ్యం కాదు.. సాధన చేస్తే సమదృష్టి అలవడడం జరుగుతుంది. వ్యక్తిలో భౌతిక ఆధ్యాత్మిక పార్శ్వాలలో జాత్యంతరీకరణ జరగాలి. జాతి అంటే స్థాయి. నిజానికి వ్యక్తుల సాధనలో వారి స్థాయిని బట్టి వారి దృష్టి పరిణతి చెందుతుంది. భౌతిక దృష్టికోణంతో పరిశీలిస్తే.. 'నేను నాది, నీవు నీది' అనే భేదభావం కలుగుతుంది. స్థాయి కొంత ఉన్నతమైతే ఎదుటివారిని భౌతికంగా కాకుండా ఆత్మగా భావిస్తాం. భేదమనేది భౌతికమే కాని ఆత్మపరంగా లేదనే సత్యం అవగతమైతే జాతి మత స్థాయి భేదాలకు ప్రాధాన్యం లేకుండా అందరినీ ఒకే దృష్టితో చూస్తాం. స్థాయిని మరింత పెంచుకున్న సాధకులు అందరిలోనూ పరమాత్మను దర్శించగలుగుతారు. అయితే వారు కూడా భౌతిక జగత్తును పట్టించుకుంటారు.. కాకపోతే ఫలితాలపై ఉదాసీన వైఖరితో కర్మలను ఆచరిస్తారు. సమాజంలో మంచిని మాత్రమే స్వీకరించి చెడును వదిలేస్తారు. పరమయోగులు అత్యున్నత స్థాయికి చెందినవారు.



ఆధ్యాత్మికం

# బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి జాతీయ గౌరవం



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ డివిజన్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. విధుల్లో అసాధారణ ప్రతిభ, శాంతిభద్రతల పరిరక్షణలో చూపిన కృషిని గుర్తించి, భారత ప్రభుత్వం ఆయనను ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్కు ఎంపిక చేసింది. శుక్రవారం గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఏసీపీ నరేష్ రెడ్డి ఈ అవార్డును స్వీకరించారు. 1991 బ్యాచ్‌కు చెందిన ఆయన, ఖమ్మం జిల్లా కూనిజర్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా తన సేవలను ప్రారంభించారు. అనంతరం ఖమ్మం, ఉమ్మడి వరంగల్, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ ప్రాంతాల్లో పలు పదవుల్లో సేవలందించారు. 2017లో డీఎస్పీగా పదోన్నతి పొందారు. 1999లో సేవా పతకం, 2013లో ఉత్తమ సేవా పతకం, 2020లో మహోన్నత సేవా పతకంతో సత్కరించబడ్డారు. 2025 మేలో ఏసీపీగా బాలానగర్ డివిజన్‌కి బాధ్యతలు స్వీకరించిన ఆయన, ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకొని శాంతిభద్రతల కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ అవార్డు నా సేవలకు లభించిన ప్రోత్సాహం. ఇది నాకు మరింత స్ఫూర్తినిచ్చి, ప్రజలకు మరింత సమీపంగా ఉండి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను" అన్నారు. బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏడీసీపీ సత్యనారాయణ, డివిజన్ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కార్యాలయం నందు 79 వ స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, సౌడమల్ల యోహాన్, ఏ బూసి సంపత్‌లు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారతీయ పౌరులందరూ ఏకమై, ఎందరో ప్రాణాలు త్యాగం చేయడం వల్లనే భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని, స్వతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాల ఫలితమే మన భారతదేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా నాయకులు భానుచందర్, ఖాజా ఖాన్, దొడ్డే రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ కమిటీ కోశాధికారి. దయ్యాల సుధాకర్, వల్పిరెడ్డి శ్రీనివాస్, తోడేటి. ఎల్ల స్వామి, కొలుగురి నరేష్, కొండ విజయకుమార్, అంబాల రాజు, అంబాల శ్రీరామ్, రచ్చ రవి కృష్ణ, నాగపురి రాజు, పెద్ది సంతోష్, అంబటి. శ్రీకాంత్, నవీన్, ప్రముఖ వ్యాపారవేత్త అయితే మోహన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి



**జమ్మికుంట ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఎడ్యుకేటర్ గా విధులు నిర్వహిస్తున్న అడిదెల మోహన్ రెడ్డి 79 వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకల సందర్భంగా కరీంనగర్ జిల్లా వైద్యఆరోగ్య శాఖాధి కారి డాక్టర్ శ్రీ వెంకటరమణ గారిచే జిల్లా ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్ గా అవార్డు ప్రశంసా పత్రం ను అందుకున్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సమయపాలన, మంచి క్రమశిక్షణ తో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై జమ్మికుంట మండల గ్రామీణ మరియు పట్టణ ప్రజలకు మరియు పాఠశాలల, కళాశాలలవిద్యార్థులకు అవగహన కల్పిస్తూ,వారు చైతన్య వంతులు కావడానికి అందించిన విశిష్ట సేవలను గుర్తించిన జిల్లా అధికారులు ఉత్తమ జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ అవార్డు ప్రశంసా పత్రం ను ప్రధానం చేసినారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి నేపథ్యం... మోహన్ రెడ్డి హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామ నివాసి. గత 35 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య శాఖలో మల్టీ జోన్ వన్ లో వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలలో వివిధ హోదాలలో డ్యూటీ పరంగా భాధ్యతయుతంగా పనిచేసి ఉన్నతాధికారుల మన్నలలను పొంది ఉత్తమ అవార్డులను అందుకున్నారు. ఈ రోజు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు రావడం పట్ల డిప్యూటీ డి యంఅండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సన జావేరియా, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది మోహన్ రెడ్డిని అభినందించినారు.

## అంగన్వాడి సెంటర్‌కు బీరువా వితరణ..



**జమ్మికుంట ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** 79వ స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమాన్ని 7వ వార్డులోని అంగన్ వాడీ సెంటర్లో జరుపు కోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఏబూషి ఆర్యాన్ కౌశిక్ (విద్యోదయ హైస్కూల్ చైర్మనగాయి హజరైనారు వారి తండ్రి గారైన, ఏబుషి రామస్వామి (విద్యోదయ విద్యాసంస్థలు) జ్ఞాపకార్థంగా అంగన్వాడి సెంటర్ బీరువా బహుమతిగా ఇవ్వడం జరిగినది.

# మహానుభావుల త్యాగ ఫలితమే మన దేశ స్వాతంత్ర్యం

## ◆ ఏరియా జిఎం బండి వెంకటయ్య







**యైటింక్లయిన్ కాలనీ.ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** నాటి మహానుబావు ల త్యాగ ఫలితమే, మన దేశ స్వాతంత్ర్యమని, సింగరేణి రామగుండం రెండవ ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య అన్నారు. శుక్రవారం ఉదయం ఏరియా యాజమాన్యం ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాలులో ఏర్పాటుచేసిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ముందుగా ఏరియా జిఎం కార్యాలయం ఆవరణలో, కమ్యూనిటీ హాలు ఆవరణలో జాతిపిత బాపూజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు అట్టహాసంగా జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం అనగానే గుర్తొచ్చేవి హక్కుల సాధన, స్వయం పరిపాలన, ప్రజాస్వామ్యం, వాటి పలితమే తెలంగాణ రాష్ట్రం సాదన అనేది మనందరికీ తెలిసిన విషయమేనన్నారు. ఇక మన దేశం స్వాతంత్రం సిద్ధించిన తరువాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన అమూల్యమైన రాజ్యాంగ స్ఫూర్తితో, అన్నీ వర్గాల వారిని కలుపుకొని, అన్నీ రంగాలలో దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. అలాగే మన సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, నేతృత్వంలో అమోఘమైన రికార్డులను సాధిస్తూ, దేశంలోని ఇతర పబ్లిక్ సెక్టార్ కంపనీలకు ధీటుగా సింగరేణి సంస్థ నిలిచిందన్నారు. అలాగే నేడు సింగరేణి సంస్థ పరిసర ప్రభావిత గ్రామాల మహిళలు, యువత అభ్యున్నతికి పాటు పడుతుందన్నారు. ఇదే స్ఫూర్తిలో పని చేస్తూ మన ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను, రక్షణతో సాధించాలని ఆయన ఆకాంక్షించారు. తదనంతరం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏరియాలో ఎంపిక చేసిన ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అలాగే ఉత్తమ సెక్యూరిటీ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఇదిలా ఉండగా స్థానిక సేవా భవన్ లో ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి వనజా వెంకటయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సేవా సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ఏరియా డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్ అధ్యక్షతన జరిగిన ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏఐటియూసీ బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు, ఓసిపి.త్రీ ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా అఫిషియేటింగ్ ఎస్ఓ టు జిఎం ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, డిజిఎం వర్క్ షాప్ రాంరెడ్డి, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిజిఎం సింటార్స్ విజయ్ కుమార్, మేనేజర్లు భారత్ కుమార్, రవికిరణ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, ఎస్ఇ పర్వేజ్ పండరీనాథ్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, డిప్యూటి పర్సనల్ మేనేజర్ వంశీధర్, సంక్షేమాదికారులు సాయికృష్ణ, అజీజ్, నరేష్ యునియాన్ నాయకులు అన్నారావు, సేవా సమితి మహిళలు, కార్మిక కుటుంబాలు పాల్గొన్నారు.

# కార్మిక క్షేత్రంలో "మువ్వన్నెల జెండా" రెపరెపలు





**యైటింక్లయిన్ కాలని. ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ 8వ కాలనీలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్తానిక హెచ్ఎంఎస్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇంకా ఈ వేడుకల్లో నాయకులు బోయ సమ్మయ్య, అయాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్తానిక వాటర్ ట్యాంక్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు గుండెటి రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో నాయకులు మారెల్లి రాజిరెడ్డి, వాసంశెట్టి మార్కండేయ, మల్లారెడ్డి తిరుపతి రెడ్డి, యాదగిరి తిరుపతి, దేవనపల్లి చక్రపాణి, అనుము రాములు, అవినాష్, తదితరులు పాల్గొన్నారు. ఇక సింగరేణి రామగుండం ఓసీపీ.1 ప్రాజెక్టు ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇంకా ఈ వేడుకల్లో నాయకులు సలీం, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఉదయ్, సాంబయ్య, రవికుమార్, రామచందర్రావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే టీబీజీకేఎస్ కార్యాలయం ఎదుట జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో యూనియన్ ఏరియా ఉపాధ్యాక్షులు ఐలి శ్రీనివాస్ ముఖ్య అతథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇంకా ఈ వేడుకల్లో నాయకులు బేతి చంద్రయ్య, ఎం.అనీల్ రెడ్డి, ఎ.శ్రీనివాసరెడ్డి, తిరుపతి, డి.సురేందర్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్తానిక బిఎంఎస్ యూనియన్ కార్యాలయం ఎదుట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పార్టీ 8వ కాలనీ మండల కమిటి అధ్యక్షులు ఆకుల శశి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇంకా ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నాయకులు మూకిరి రాజు, ముత్యాల బాలయ్య, ఆకుల కుమార్ గౌడ్, బాదే క్రాంతి కుమార్, పొట్ల వెంకటి, లింగం నాయక్, గంధం శంకర్, జంజర్ల శ్రీనివాస్, అంకం కుమార్, దూడపాక కుమార్, ఐలవేని అనిల్ కుమార్, దాసరి కోటేశ్, దావా రాజిరెడ్డి, పసుపుల సురేష్, ముదాం సత్తయ్య, నాడెం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక పద్మశాలి సేవా సంఘం భవన్ వద్ద జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సంఘం పట్టణ అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇంకా ఈ వేడుకల్లో సంఘ నాయకులు బండారి రాయమల్లు, సాంబారి రాజేష్, గుండేటి ప్రభాకర్, జల్ది శంకర్ దుబ్బ కుమారస్వామి, బిక్షపతి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు...







**జమ్మికుంట ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు జన్మదిన సందర్భంగా జమ్మికుంట పట్టణంలో గాంధీ చౌరస్తాలో పట్టణ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే శివాలయంలో దేశిని కోటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు కు ఘనంగా గజమాలతో సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వేద పండితులు. ముస్లిం పెద్దలు ఇమామ్లు, చర్చి పాస్టర్లు దీవించడం జరిగింది. ప్రణవ్ బాబు ఇట్టి కార్యక్రమం గురించి మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించిన వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు అని చెప్పారు ఈ సందర్భంగా దేషిని కోటి, సుంకరి రమేష్, ములుగురి సదయ్య పరుశురాం మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయినప్పటికీ వోడితల ప్రణవ్ బాబు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్నారు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందేలా కృషి చేస్తున్నారు ఇందిరమ్మ ఇళ్లయితేనేమి సీఎం రిలీఫ్ ఫండ్ అయితే నేమి ఇంచార్జ్ మినిస్టర్ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను నిరుపేద కుటుంబాలకు అందేలా కృషి చేస్తున్నారు ఇలాంటి మంచి మనసున్న వ్యక్తి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము. ఇట్టి కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు మార్కెట్ డైరెక్టర్స్ దేవస్థానం డైరెక్టర్స్ మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ స్ యు ఐ నాయకులు వార్డు అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

◆ ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు విరివిగా నాటాలి ◆ నిరుపేదలకు గూడు కల్పించేందుకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ◆ మౌళిక వసతుల కల్పనలో పెద్దపీట ◆ సబ్బితం జలపాతం అభివృద్ధి కోసం 6.కోట్ల రూపాయలు మంజూరు త్వరలో పనులు ప్రారంభం ◆ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఖాళీ ప్రదేశాలలో విరివిగా మొక్కలు నాటాలని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లి మండలం సబ్బితంలో గ్రామంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఫారెస్ట్ అధికారుల నివాస గృహ సముదాయాన్ని ? 55 లక్షల రూపాయల నిధులతో ఫారెస్ట్ అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించి ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసి, 32 లక్షల రూపాయల నిధులతో గ్రామంలో పలు సీసీ రోడ్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో మొక్కలు నాటాలని, ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరుపేదలకు గూడు కల్పించేందుకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని పనులు సకాలంలో ప్రారంభించి పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు తెలిపారు. పేదల కళ్ళలో ఆనందం చూసేందుకు రేవంత్ సర్కార్ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామాల్లో మౌళిక వసతులు మెరుగు పరచడానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సబ్బితం జలపాతం అభివృద్ధికి రూ. 6కోట్లు నిధులు మంజూరు చేయించానని, రోడ్డు కోసం కూడా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావును నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, డిఫ్ఓ శివయ్య,మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, ఎంపిడిఓ శ్రీనివాస్, అటవీ క్షేత్రాధికారి సతీష్ కుమార్, కల్వచర్ల సెక్షన్ అధికారి అమీరుద్దీన్, సబ్బితం జోన్ బీట్ అధికారి మాధురి, గ్రామ ప్రత్యేకాధికారి రాజ్యలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి అఫ్జల్, నాయకులు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,బండారి రాంమూర్తి, సందనవేన రాజేందర్, కలబోయిన మహేందర్,ఆడెపు వెంకటేష్, గంట రమేష్, చందా శంకర్, నూనె రమేష్,గుమ్మడి ప్రసాద్, కందుల అశోక్,గుర్రాల రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఘనంగా జనహృదయ నేత ప్రణవ్ జన్మదిన వేడుకలు

◆ నియోజకవర్గ వ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు ◆ పార్టీ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేసిన ప్రణవ్ ◆ మండల,పట్టణ,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ◆ నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అభిమానులు





**హుజురాబాద్ ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** ప్రజా సంక్షేమం కాంక్షించి రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ సమయంలో,ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ కేపబులిటి ఉన్న లీడర్ గా ఎదిగిన నాయకుల్లో ప్రణవ్ ఒకరు.శుక్రవారం ప్రణవ్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో అర్ధరాత్రి నుండే పుట్టిన రోజు వేడుకలు అభిమానులు, కార్యకర్తల కోలాహలాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య కోసం కృషి చేసిన వారిని స్మరించుకోవాలని, వారి అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళ్ళాలని సూచించారు.దేశ స్వాతంత్ర్యం రోజు తన పుట్టిన రోజు కావడం సంతోషంగా ఉందని,కార్యకర్తలు అభిమానులు తనపై చూపిస్తున్న ప్రేమ వెలకట్టలేదని అన్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని అన్నారు.

**రక్తదాన శిబిరాలు ఏర్పాటు:** జన్మదిన సందర్భంగా హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాల్లో మండల,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరాల్లో ఆయన పాల్గొన్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు.. హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్. ఆయన జన్మదిన సందర్భంగా తన స్వగ్రామం సింగపూర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హుజూరాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవస్థానంలో అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామిదేవాలయంలో జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉచిత అన్నదాన కార్యక్రమాలు ప్రణవ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు అభిమానులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గవ్యాప్తంగా పలు కూడలిలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**ధర్మారం, ఆగస్టు,15 ( ది క్రైమ్ న్యూస్ ):** ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పలు దేశభక్తి గీతాల పైన విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులను ప్రజాప్రతినిధులను, అధికారులను విద్యార్థుల ఉపన్యాసాలు, దేశభక్తి పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆటస్థలం ఎగుడు దిగుడుగా ఉండి విద్యార్థులకు ఆటలు ఆడుకోవడానికి అనువుగా లేకపోయేసరికి పాఠశాల ఉపాధ్యాయులు తలా రెండువేల రూపాయలు ఎనిమిదివేల రూపాయలతో మట్టి మొరం తెప్పించి చదును చేయించగా ప్రస్తుతం పాఠశాల ఆటస్థలం విద్యార్థులకు ఆడుకోవడానికి అనువుగా మారింది. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించగా అందుకుగాను విరాళంగా నాలుగు వేల రూపాయల గల ప్రైజ్ లను అందించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు బహుమతులను అతిథులనుండి అందుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గతంలో కంటే రెట్టింపు అయ్యి నూతనంగా 50 అడ్మిషనన్స్ తో మొత్తం 92 మంది విద్యార్థులు అవటం పట్ల అతిథులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, గ్రామ పంచాయితీ కార్యదర్శి తాళ్ళ కిరణ్, సింగిల్ విండో చైర్మన్ నామల వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు బద్ధం రవీందర్ రెడ్డి, ఎదుల్ల అంజయ్య, గూడూరి లక్ష్మణ్, ఎం.వెంకటేశ్వర్ రావు, బద్దం గంగారెడ్డ, కోల శ్రీనివాస్, బద్దం మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాంబాబు, జిల్లాల రాజు, పూసాల మల్లేశం, సదువ కాంతయ్య, నోముల శ్రీనివాస్ రెడ్డి, కాంపెల్లి కొమురయ్య, బంగుటపు కొమురయ్యె, ఎదుల్ల అనిల్, పాఠశాల ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, అనుమల శారదా, సిరిపురం సునిల్, చెక్కపల్లి అరుణశ్రీ, అంగన్వాడి టీచర్లు వినోద, వరలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# సెయింట్ థామస్ ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

**- వేషధారణలో అలరించిన చిన్నారులు - అలరించిన ఆటపాటలు - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**



**జమ్మికుంట ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** సెయింట్ థామస్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్%ుడ% ప్రిన్సిపల్ ఫాదర్ శరన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ డైసీస్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ విజయపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయగీతం ఆలపించారు.అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాలని,వారి త్యాగాలను మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు గొప్ప పేరు తీసుక రావాలని ఆకాంక్షించారు. పాఠశాలకు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం స్కూల్ లీడర్ గా ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జ్, ఫ్లాగ్స్ అందించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశవిచ్ఛిన్నకర శక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వీరుల బలిదానాలతో ఏర్పడ్డ దేశంపై కుట్రలు**

**- డబ్ల్యూజేఐ రాష్ట్ర సహకార్యనిర్వహణ కార్యదర్శి నరేష్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అభివృద్ధిపథంలో దూసుకుపోతున్న దేశంలో ప్రజలమధ్య చిచ్చులు రగిలించి రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాడుతున్న రాజకీయశక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సహ కార్యనిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్ పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని డబ్ల్యూజేఐ జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, స్వామీ వివేకానంద, భగత్ సింగ్, వీరసావర్కర్, బాలగంగాధర తిలక్, సుక్ దేవ్, రాజ్ గురు వంటి పదిలక్షల మంది బలిదానాల కారణంగా ఈ దేశానికి బ్రిటీష్ సామ్రాజ్యవాదుల నుండి స్వాతంత్ర్యం లభించందన్న ఆయన, వారి త్యాగాలను సదా స్మరించుకోవాలని కోరారు. భావితరాలకు వారి త్యాగాల గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం దేశ ప్రయోజనాలు సైతం ఫనంగా పెట్టి శత్రుదేశాలతో అంటకాగుతున్న రాజకీయనేతలను తరిమికొడతామని హెచ్చరించారు. 3వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ ఎదుగుతున్న క్రమంలో స్వదేశంలోని మూరు?ల చర్యలు అవరోధంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతకుముందు జిల్లా కార్యవర్గ సభ్యుడు పెర్క నీరజ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ వేడుకల్లో జిల్లా కోశాధికారి తంగళ్ళపల్లి మధుసూధన్, జర్నలిస్టులు ఇజ్జగిరి వెంకటేష్, కలవేన రాజేందర్, అర్కూటి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల అధికారుల సేవలకు ప్రశంసలు





**ఇల్లంతకుంట, ఆగస్టు 15,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న అధికారులు ఉత్తమ సేవలందించి నందుకు గాను స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాహసీల్దార్ ఏం.ఎ ఫారుఖ్,ఎంపిడిఓ.వై. శశికళ,హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ పటేల్, ఇంటిలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి గౌడ్, ఎస్బీఐ కానిస్టేబుల్ అజీజ్ లకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి.గితే ప్రశంస పత్రాలతో పాటు సేవా పురస్కారాలను అందజేశారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- తహశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి**



**తిమ్మాపూర్, ఆగస్టు 15,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని గ్రామపంచాయతీ కార్యాలయం,సీపెల్లి వీర మద్విరాజాచారికి చెందిన గోశాలలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని టోర్నమెంట్‌ను ప్రారంబించారు. చరవాణిలకే పరిమితమై సమయం వృధా చేసుకోకుండా క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందించుకోవాలని యువతకు సూచిస్తూ టోర్నమెంట్ నిర్వాహకులు రేవెల్లి రవి,భూతం శ్రీకాంత్, భూతం రాకేష్, కళ్లెం అజయ్, కిన్నెర శ్రీనివాస్ లను తహశీల్దార్ అభినందించారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన ఓదెల ప్రెస్ క్లబ్



**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం ప్రెస్ క్లబ్ లో 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. క్లబ్ గౌరవ అధ్యక్షుడు శ్రీరాముల కొమురయ్య మరియు అధ్యక్షుడు ఫని సుదర్శన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కొద్దిరోజుల క్రితం క్లబ్ అధ్యక్షుని ఎన్నిక మాత్రమే జరగడంతో ఈరోజు సభ్యులందరూ మిగతా పూర్తిస్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా చెరుకు శంకర్, ఎండి షబ్బీర్, ప్రధాన కార్యదర్శిగా మారం తిరుపతిరెడ్డి, కార్యదర్శులుగా అంబాల కుమార్, రావుల రాజు, కోశాధికారిగా బండారి వినోద్, సహాయ కార్యదర్శులుగా తోటపల్లి మహేష్, బ్రాహ్మన్లపల్లి చారి, తోకల మహేందర్, సల్పాల ప్రశాంత్, రాచర్ల తిరుపతి, సలహాదారులుగా పరిపాటి దేవేందర్ రెడ్డి, గోవిందుల రామస్వామి, ఉప్పుల శ్రీనివాస్, ఇరుకుల్ల వీరేశం, కార్యవర్గ సభ్యులుగా నల్లగోని వెంకటేష్, వంగ మహేష్, తాళ్లపల్లి రాజేందర్, ఖ్యాతం రమేష్ లతో పూర్తిస్థాయిలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం కొలువుదీరింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం..

**- ఎర్రబెల్లి రాజేశ్వరరావు**



**జమ్మికుంట ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలంలో జరగబోయే స్థానిక సంస్థ ఎలక్షన్లలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండాని అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదిన సందర్భంగా అన్ని గ్రామాల కమిటీలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పక్షాన ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్ ఎన్ సి హాస్పిటల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని చింతల్ లోని ఆర్ ఎన్ సి హాస్పిటల్ లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ సి.ఐ నర్సింహ రాజు ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎన్ చైర్మన్ డాక్టర్ చేపూరి రమేష్, ఆపరేటింగ్ మేనేజర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...



**ముత్తారం.ఆగష్టు.15.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో,కళాశాలల్లో, అన్ని గ్రామాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొని జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచారు.

# మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితం భారత దేశ స్వాతంత్ర్యం

- గాంధేయ మార్గంలో తెలంగాణ సాధించిన మహా నాయకులు కేసీఆర్
- రామగుండం శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే భారతదేశానికి స్వాతంత్ర్యమని వారి ఆశయాల సాధన కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తిలక్ నగర్ 37 వ డివిజన్ సీనియర్ సిటిజన్ హాల్ తిలక్ నగర్ టౌన్ ఆటో స్టాండ్ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాలను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ గాంధేయ మార్గంలో ఎలాంటి హింసకు తావు లేకుండా స్వాతంత్ర్యం తీసుకువచ్చారని చెప్పారు. కెసిఆర్ పాలనలో 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. రామగుండం నియోజకవర్గం ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణి గాదం విజయ పెంట రాజేష్ నాయకులు గోపు అయులయ్య యాదవ్ నడిపెల్లి మురలీధర్ రావు అచ్చ వేణు వడ్డెపల్లి శంకర్ చెలకలపల్లి శ్రీనివాస్ నీరటి శ్రీనివాస్ పిల్లి రమేష్ యాసర్ల తిమ్మెౕతి మేతుకు దేవరాజ్



నూతి తిరుపతి నారాయణదాసు మారుతి సట్టు శ్రీనివాస్ దొమ్మేటి వాసు బుర్ర వెంకటేష్ ఆవునూరి వెంకటేష్ కిరన్ జీ రామారాజు బచ్చాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేయాలి

- యూరియా నిల్వ చేసుకోకుండా తగు జాగ్రత్తలు పాటించాలి
- యూరియా అందని రైతుల వివరాలు సేకరించి, వారికి అందేలా చర్యలు
- యూరియా విక్రయాల్లో అవకతవకలకు పాల్పడే డీలర్ల పట్ల కఠిన చర్యలు
- యూరియా పంపిణీ పై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రస్తుత అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా పంపిణీ పై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని, ఈ అంశాన్ని మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఎట్టి పరిస్థితుల్లో యూరియాను ముందస్తుగా కొనుగోలు చేసే నిల్వ చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో యూరియా నిలువలు బాగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల పర్యటన సందర్భంగా రైతులకు తెలియజేయాలని, రైతులు భయభ్రాంతులకు గురై పెద్ద ఎత్తున బస్తాలు కొనకుండా రైతులను చైతన్య పర్చాలని అన్నారు. గ్రామాలలో ఒకే వ్యక్తి తరచుగా యూరియా కొనే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఇప్పటివరకు యూరియా అందని రైతుల వివరాలు సేకరించి వారికి యూరియా అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో కొంతమంది ఎరువుల



డీలర్లు వారి బంధుమిత్రులకు యూరియాను ఎక్కువ మొత్తంలో అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, యూరియా విక్రయాలలో అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్, మంథని వ్యవసాయ అధికారి బి.అంజని, ఏడీఏ కాంతారావు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూరుతో దేప్రజల్లో ఐఖ్యత ప్రజ్వరిల్లింది

- విచ్చిన్నకర శక్తుల ఆటలు కొనసాగనివ్వం
- బిజెపి మాజీఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** దేశంలో విచ్ఛిన్నకర శక్తుల ఆటలు కొనసా గనివ్వబోమని, కూకటివేళ్ళతో వాటిని పెకిలించివేసే పనిలో ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తోందని పెద్దపల్లి బిజెపి మాజీఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో శుక్రవారం జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డితో కలిసి గుజ్జుల మాట్లాడుతూ, ఆపరేషన్ సింధూరుతో దేశప్రజల్లో ఐఖ్యత ప్రజ్వరిల్లిందని, దేశమంతా ఏకతాటిపై నిలుచొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గళమెత్తడం మంచి పరిణామమన్నారు. ప్రజల్లో నెలకొన్న ఐఖ్యతను దెబ్బతీసేందుకు కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను చేధిస్తామని స్పష్టం చేశారు. ఆపరేషను సింధూరులో ప్రాణాలకు తెగించి యుద్ధంలో పాల్గొన్న సైనికులను రాష్ట్రపతి చేతుల మీదుగా అభినందించడం సంతోషక రమన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ కేవలం బిజెపితోనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో బిజెపి నాయకులు నల్లా మనోహర్ రెడ్డి, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, జంగా చక్రధరరెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్,



అక్కెపల్లి క్రాంతికుమార్, మౌటం నర్సింగం, ఎండి ఫహీం, సిలివేరు ఓదెలు, భూషనవేణి శ్రీనివాస్ గౌడ్, మొలుగూరి రాజవీరు, కుక్క వంశీక్రిష్ణ, రేవెల్లి సందీప్, కాసనగొట్టు విజయ్, ముస్త్యాల సంతోష్, రామగిరి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**మానకొండూర్, ఆగస్టు 15,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో డిఆర్డిఓ.శ్రీదర్, ఎంపీడీవో వి.వరలక్ష్మీ,పోలీస్ స్టేషన్లో సిఐ బి.సంజీవ్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులను అందజేసి స్వీట్లు పంచారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థుల పలు వేషధారణతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అలరించాయి.

## శ్రావణమాసం సందర్భంగా ఆలయంలో సామూహిక కుంకుమార్చన

**ధర్మపురి, ఆగష్టు 15, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా భక్తులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు అనుబంధ దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం దేవస్థానం పక్షాన స్థానిక మహిళలు భక్తులచేలక్ష్మీ అష్టోత్తరం,దుర్గాఅష్టోత్తరం తో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. అనంతరం శ్రీ అమ్మవారికి హారతి మంత్రపుష్పం కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, వేదపండితులు ప్రవీణ్ కుమార్ శర్మ, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, అర్చకులు బొజ్జ రాజగోపాల్, ద్యావళ్ల సాయికుమార్, ద్యావల్ల విశ్వనాథ శర్మ, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు రాపర్తి సాయికిరణ్, సంబెట తిరుపతి, మరియు దేవస్థానం సిబ్బంది అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

◆ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ◆ 1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 02 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ ◆ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా జిల్లా మహిళలకు 155 కోట్ల 80 లక్షలు ఆదా ◆ అర్హులందరికీ గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకాల అమలు ◆ పెద్దపల్లి జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి ◆ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకావిష్కరణ చేసారు.అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 155 కోట్ల 80 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు. మహిళల పై భారం పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుందని, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 18 వేల 397 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడి పై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సిడీ సోమ్ము జమ చేశామని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, మన జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 85 కోట్ల 24 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,966 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల సోంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని, మన జిల్లాలో మొదటి విడత కింద ఇప్పటి వరకు 6244 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి 19 కోట్ల 52 లక్షల రూపాయలను నిర్మాణాలు జరుపుకుంటున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామని అన్నారు. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు.రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి వానాకాలం పంటకు పెద్దపల్లి జిల్లాలో 1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 2 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని ఆయన అన్నారు. యాసంగి సీజన్ లో 62 వేల 621 మంది రైతుల వద్ద నుండి రూ.926 కోట్ల విలువ గల 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల లోగా చెల్లింపులు చేసామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 3158 ఎకరాలలో సాగు చేస్తున్న రైతులకు 4 కోట్ల 70 లక్షల సబ్సిడీ అందించామని అన్నారు.కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు.కూనారం ఆర్.ఓ.బిను 119 కోట్లతో నిర్మిస్తున్నామని, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఉపాధి హామీ పనులకు క్రింద ప్రస్తుత సంవత్సరం 44 వేల 986 కుటుంబాలకు 11 లక్షల పని దినాల ఉపాధి కల్పించి 59 కోట్ల 55 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద జిల్లాలో మహిళా సంఘాల చే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని , 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్ లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.మంథని మండలం చిల్లపల్లి గ్రామ పంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ కేటగిరిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార అవార్డు లభించిందని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని, అమృత పథకం 2.0 క్రింద 293 కోట్ల 84 లక్షలతో ఫీవర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు నిర్మిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి జిల్లాలో 28 వేల 550 మంది రోగులకు 68 కోట్ల 67 లక్షల రూపాయల విలువ గల క్షత్రియ చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించాం. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథధి లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాది. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 15 కోట్ల 81 లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఏఐ టూల్స్ , ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ద్వారా విద్యార్థులకు బోధించుటకు జిల్లాలోని ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. 561 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 39 కోట్ల పెట్టుబడితో 44 వ్యాపార యూనిట్ లకు అనుమతులు మంజూరు చేసామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద 12 యూనిట్ లను మంజూరు చేశామని, టీ – ప్రైడ్, టీ – ఐడియా క్రింద 27 సేవా రంగ, తయారీ రంగ పరిశ్రమలకు 2 కోట్ల 41 లక్షల సబ్సిడీ రిలీజ్ చేసిందని అన్నారు.అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 203 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. 10వ తరగతి, ఇంటర్ లో టాపర్లుగా నిలిచిన 4 విద్యార్థులకు 10 వేల చొప్పున బహుమానం అందించారు. మెప్మా క్రింద 148 స్వయం సహాయక మహిళా సంఘాలకు 17 కోట్ల 36 లక్షల 98 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు డివిజన్ కేంద్రంలోని పలు పార్టీ కార్యాలయం,ప్రభుత్వ ప్రభుత్వ కార్యాలయం, కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ ఆఫీసులో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు,వ్యవసాయ మార్కెట్ లో ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఆర్డీవో ఆఫీసులో గణేష్, డీఎస్పీ ఆఫీస్ లో డిఎస్పి కృష్ణ కిషోర్, జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి ధీరజ్ కుమార్, తహసిల్దార్ ఆఫీస్ లో తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ మున్సిపాలిటీలో కమిషనర్ శ్యాంసుందర్, పోలీస్ స్టేషన్ లో సీఐ గణేష్, పాల కేంద్రంలో చైర్మన్ రాసాల సమ్మయ్య, ఆర్టీసీ డిపోలో డిఎం పద్మావతి, కార్మిక శాఖ ఆఫీసులో ఆ శాఖ డివిజన్ అధికారి రవి, సగర తాపీ మేస్త్రి కార్మిక యూనియన్ అధ్యక్షుడు సోమ హరిప్రసాద్, వివిధ పార్టీల బాధ్యులు, కార్మిక సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయ సంఘాలు, మెకానిక్ యూనియన్, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

## ధర్మపురి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ధర్మపురి, ఆగష్టు, 15, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మధుమహాదేవ్ ఐ.జే.యు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సంగన బట్ల రామకిష్టయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గీతాళాపన కావించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం లో అసువులు బాసిన అమరుల త్యాగాలు గుర్తుచేస్తూ వారి స్ఫూర్తి ని కొనియాడారు. తదనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులకు స్వీట్లు పంపిణీ చేశారు.




## మహిళా ఉద్యోగికి ఉత్తమ బహుమతి ప్రధానం



**యైటింక్లయిన్ కాలనీ. ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా ఓసీపీ.3 ప్రాజెక్టు లో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన జూనియర్ అసిస్టెంట్ అపరాధ శ్రీలేఖ కు ప్రాజెక్టు యాజమాన్యం ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందజేసింది. ఉదయం ప్రాజెక్టు ఆవరణలో వేడుకల్లో ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్, ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీలేఖకు ప్రశంసా పత్రాన్ని, బహుమతిని అందజేసి అభినందించారు. ఈ వేడుకల్లో ప్రాజెక్టు మేనేజర్ భరత్ కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్లు సాయి కృష్ణ, షేక్ అజీజ్, మెండె లక్ష్మణ్, కనకరాజు, నరేష్, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## భారత సైనికులకు బిజెపి సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 15:** 79వ స్వాతంత్ర్య దిన వేడుకలను పురస్కరించుకుని, బిజెపి కాలనీ మండల శాఖ నాయకులు, శుక్రవారం ముగ్గురు భారత సైనికులను ఘనంగా సన్మానించారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్తానిక బిఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు స్తానిక భారత ఆర్మీ సైనికులు చొప్పరి సంతోష్, పెండ్యాల భాస్కర్, ధన్ రాజ్ పిళ్లై లకు శాలువాలతో సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ లో భారత సైనికుల పాత్ర చిరస్మరణీయమని, పాకిస్థాన్ ఉగ్రదాడులను తిప్పికొట్టారన్నారు. రక్షణ రంగం విషయంలో ప్రధాని మోడీ, సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ను ఇచ్చారన్నారు. ఇక ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుల శశి కుమార్, సీనియర్ నాయకులు మూకిరి రాజు, ఆకుల కుమార్ గౌడ్, బాదే క్రాంతి కుమార్, పొట్ల వెంకటి, లింగం నాయక్, గంధం శంకర్, జంజర్ల శ్రీనివాస్, అంకం కుమార్, దూడపాక కుమార్, ఐలవేని అనిల్ కుమార్, దాసరి కోటేశ్, ముత్యాల బాలయ్య, దావా రాజిరెడ్డి, పసుపుల సురేష్, ముదాం సత్తయ్య, నాడెం నర్సయ్య లు పాల్గొన్నారు.

## అప్పులు,కుటుంబ కలహాలతో యువకుడి బలవన్మరణం



**తిమ్మాపూర్, ఆగస్టు 15,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లిలో అప్పులు, కుటుంబ కలహాలతో గురువారం రాత్రి ఓ యువకుడు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన గోపగోని సంతోష్ (29)కు సైదాపూర్ మండలం అమ్మనగుర్తికి చెందిన మమతతో 6ఏళ్ళ క్రితం వివాహం జరిగింది.ఆటో నడిపే ప్రశాంత్ అప్పులపాలై ఆటో అమ్మి వైఫై కంపెనీ లో పనికి చేరాడు. బార్య మమత మానసిక స్థితి కూడా సరిగా లేకపోవడంతో తరచూ గొడవలు, పంచాయతీలు జరుగుతుండగా అప్పులు, కుటుంబ కలహాలు భరించలేక ప్రశాంత్ గురువారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడి సోదరుడు గోపగోని అనీల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## ప్రతిభగల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందించిన ఎం.ఈ.ఓ. సీతాలక్ష్మీ దంపతులు






**ధర్మపురి, ఆగష్టు 15, (ది క్రైమ్ న్యూస్):** ప్రతిభగల నిరుపేద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ధర్మపురి ఎంఈఓ సీతా లక్ష్మి దంపతులు శుక్రవారం నగదు ప్రోత్సాహకాలు అందించారు. హనుమకొండ వాస్తవ్యులు ధర్మపురి మండల ఎంఈఓ దోనూర్ జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు గంగు సీతాలక్ష్మి శేషగిరి శర్మ దంపతులు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దోనుర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2024 25 ఎస్ఎస్సి లో అధిక మార్కులు సాధించిన సంగ నరసింహులు కూతురు కుమారి సంగ అశ్విత 506/600 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినితో పాటు మిగతా 12 మంది ఉత్తీర్ణులైన విద్యార్థులందరినీ అభినందించి ప్రతి ఒక్క విద్యార్థికి 2000 రూపాయల చొప్పున మొత్తం 24 వేలు రూ.లు నగదు ప్రోత్సాహక బహుమతులను శుక్రవారం అందించారు. దొన్నూరు గ్రామ పోషకుల సమక్షంలో నేటి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సాటి విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని ప్రోత్సహించే విధంగా ప్రతిభగల నిరుపేద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమ వంతు సహాయంగా ఈ నగదు పురస్కారాన్ని అందజేశారు. అదే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును మరియు నిత్య ఉపస్థితి హాజరు శాతాన్ని పెంచడానికి ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు అత్యధిక హాజరు శాతం సాధించిన వారికి ప్రథమ మరియు ద్వితీయ విద్యార్థులకు నగదు బహుమతులుగా సుమారు 3000 రూపాయలు బహుకరించారు. ఇట్టి నగదు ప్రోత్సాహకాలు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయని బహుమతి ప్రథాతలు, పుర ప్రజలు మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ జంగిలి మధుకర్, పంచాయతీ కార్యదర్శి ముత్యం, ఎంపీపీఎస్ దోనూర్ హెచ్ఎం స్వప్నప్రియ, మరియు ఉపాధ్యాయ సిబ్బంది, దొనూర్ గ్రామ ప్రముఖులు, పాఠశాల పోషకులు, ప్రజా ప్రతినిధులు, యువత, యువజన సంఘ నాయకులు, హాజరయ్యారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

• పట్టణంలోని పలు ప్రాంతాలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో, చీకురాయి కూడలి వద్ద, కామన్ చౌరస్తా, జెండా చౌరస్తా, మసీదు చౌరస్తా, బస్ స్టాండ్ సమీపంలోని వ్యాన్ అసోసియేషన్, రైల్వే స్టేషన్ హామాలీ గుడ్ షెడ్ పలు ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అతిథి శ్రీ. మహమ్మద్ ఒబేదుల్లా కొత్వాల్ సాహెబ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గార్లతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పలువురు జిల్లా అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, పలువురు తహసీల్దార్లు, జిల్లా అధికారులు, పోలీస్ యంత్రాంగం, జిల్లా గ్రంథాలయం చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు,ద డైరక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహానుభావుల త్యాగ ఫలితమే మనకు 79వ స్వాతంత్ర దినోత్సవం

• జిల్లా అధ్యక్షుడు కోరు కంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే నేడు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపు కుంటున్నామని బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి లు అన్నారు. బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో త్యాగాలు మరియు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉద్యమ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని, రైతులకు, కార్మిక కర్షక వర్గానికి, ప్రభుత్వ ఉద్యోగులకు, పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్లారని, కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన తెలంగాణను అభివృద్ధి చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాబోయే కాలంలో ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

• ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్, ఆగస్టు 15,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంతోమంది ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర్యం సిద్ధించిందని, ఓట్ల చోరీ విషయం జాగ్రత్తగా ఉంటూ ప్రజాస్వామ్య వాదులు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎమ్మెల్యే స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేశ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు, నాయకులు గోపు మల్లారెడ్డి, శ్రీగిరి రంగారావు, గంకిడి లక్ష్మారెడ్డి, బండారిపెల్లి లక్ష్మణ్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి , బండి మల్లేశం, రామిడి తిరుపతి, మందల బక్కారెడ్డి, సాయిరి దేవయ్య, దుద్దెల కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## అనభేరి జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి: బోయిని తిరుపతి



**తిమ్మాపూర్, ఆగస్టు 15,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లిలో సిపిఐ నాయకులు శుక్రవారం కామ్రేడ్ అనభేరి ప్రభాకర్ రావు115వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.పార్టీ మండల కార్యదర్శి బోయిని తిరుపతి మాట్లాడుతూ.....భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ రజాకార్ల చర నుండి పేదలను విముక్తులను చేసేందుకు 1947లో బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, ముగ్ధూమ్ మోయినుద్దీన్ పిలుపుతో తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి నిజాం గుండెలో రైళ్లు పరిగెత్తించిన చరిత్ర ప్రభాకర్ రావుదేనని కొనియాడారు.సిపిఐ జిల్లా తొలి కార్యదర్శిగా కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటి దళం ఏర్పాటు చేసి భూస్వాములు,రజాకార్లకు వ్యతిరేక ఉద్యమాలతో ప్రజలను చైతన్య పరిచారన్నారు.1948 మార్చి14న హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గుట్టల్లో జరిగిన పోలీసుల కాల్పుల్లో అమరులైన 12మంది త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలు, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి కమ్యూనిస్టు కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలని పిలుపునిస్తూ అనభేరిని జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ముత్త ఎల్ల స్వామి, నాయకులు గుంటి ఐలయ్య, గొల్లెన రాజయ్య, మేకల శ్రీనివాస్ కార్మిక సంఘాల నాయకులు దొబ్బల రాజవీరు, కనకం శ్రీనివాస్, అనవేని రాములు, కనకం రాజ్ కుమార్, బుడిగ సుధాకర్, ఖమ్మం కుమారులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**ధర్మపురి, ఆగష్టు 15, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణంలో శుక్రవారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలు నిర్వహించారు. ఆగస్టు 15న 79వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరికి పాత్ర ఉందని, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ పార్టీ కార్యాలయాల్లో, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పద్రగష్టు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు తమ విద్యార్థులతో బస్టాండు నుండి నంది చౌరస్తా, టెంపుల్ బ్రాహ్మణ వాడ, బోయవాడ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో విద్యార్థులు వివిధ వేష ధారణలతో, నృత్యం చేస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు, అధికారులు పార్టీల కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జెండా ఆవిష్కరణ ను విజయవంతం చేశారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కూకట్పల్లి ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** భారత 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి లోని బాలాజీనగర్ వైయస్సార్ విగ్రహం వద్ద పార్టీ అధికార ప్రతినిధులు వెంకటరెడ్డి, శ్యామల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి ఎక్కంటి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు, కాలనీవాసులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు బెడ్ షీట్లను పంపిణీ చేసారు. కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# యువత సేవామార్గంలో నడవటం ప్రశంసనీయం

**- ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్**





**యైటింక్లయిన్ కాలనీ.ఆగస్టు 15: (ది క్రైమ్ న్యూస్):** స్తానిక వాటర్ ట్యాంక్ కూడలిలో శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఉదయం కాలనీ పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కేక్ కట్ చేయగా, స్తానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్తానిక స్వామి వివేకానంద కూడలిలో స్తానిక మాజీ కార్పొరేటర్, ఐఎన్టీయూసి ఏరియా ఉపాధ్యాక్షులు బి. శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కూడా ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేయగా, స్తానిక నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్తానిక నాయకులు రక్త దానం చేశారు. మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముందుగా రక్తదాతలను అభినందించి, యువజన కాంగ్రెస్ నాయకులు నిరంతరం ప్రజాసేవా మార్గంలో కొనసాగటం ప్రశంసనీయనన్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో నాయకులు మారెల్లి రాజిరెడ్డి, హరి హర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో మహిళ మృతి



**ఇల్లంతకుంట, ఆగస్టు 15,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారంలో శుక్రవారం విద్యుదాఘాతానికి గురై ఓ మహిళ మృతి చెందింది.గ్రామానికి చెందిన కరికవేని లక్ష్మీ(35)అనే మహిళ తన ఇంటిలో స్విచ్ బోర్డుకు ప్లగ్ పెడుతుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే పడిపోవడంతో బంధువులు గుర్తించి అంబులెన్స్ ద్వారా సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే లక్ష్మీ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతురాలికి ఒక కుమారుడు (12),ఒక కూతురు (8)ఉండగా భర్త రాజు అంధుడు కావడంతో మృతురాలి తల్లి చుక్క కనకవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## ఆరోగ్యం క్షీణించిన భర్తని పోషించలేక వివాహిత ఆత్మహత్య



**ధర్మపురి, ఆగష్టు 15, (ది క్రైమ్ న్యూస్):** ఆరోగ్యం క్షీణించిన భర్తని పోషించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన ధర్మపురి లో చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లా ధర్మపురి గ్రామానికి చెందిన జువ్వాడి పద్మకు బాపు అనే వ్యక్తితో వివాహం జరిగిందని చాలా సంవత్సరాల నుంచి బాపు కి కండ్లు కనిపించక ఎటువంటి పని చేయకుండా ఇంట్లోనే ఉంటున్నాడని అప్పటినుంచి అతడి భార్య అయినా పద్మ చిన్నచిన్న వ్యాపారం చేసుకుంటూ తనని తన భర్తని పోషించుకుంటూ వస్తుందని ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. కానీ గత కొన్ని రోజుల నుండి బాపు ఆరోగ్యం తీవ్రంగా క్షీణించడంతో మంచానికే పరిమితం అయ్యాడని అలాంటి భర్తని పోషించలేక తీవ్రమైన మనస్థాపానికి గురై ఆమె శుక్రవారం రోజున ధర్మపురిలోని గోదావరిలోకి వెళ్లి దూకి ఆత్మహత్య చేసుకుందని ఎస్సై పేర్కొన్నారు. పద్మ మేనల్లుడు అయిన నరేంద్రుల నాగరాజు ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్





**భూపాలపల్లి, ఆగస్టు - 15:(ది క్రైమ్ న్యూస్):** జిల్లా కేంద్రంలోని డా. బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి గా విచ్చేసిన రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన శక్తి సామర్థ్యాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు నడిపిస్తున్నామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బ్రిటీష్ బానిస సంకెళ్లు తెంచి .... స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పండుగ రోజని, మన దేశ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి సగర్వంగా మువ్వన్నెల జెండా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని అన్నారు. ఈ రోజు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగ ఫలమని, సుధీర్ఘ పోరాటాల ఫలితం ఈ స్వాతంత్ర్యం అన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలకు వెలకట్టలేని బహుమతి ఈ స్వాతంత్ర్యం, అటువంటి మహనీయులందరి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన మహనీయుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్టు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గారు నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారన్నారు. **తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు:** తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ ఫ్రా న డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. తెలంగాణ సమగ్రాభివృద్ధికి వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జి పాలసీ, ఇన్ ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ప్రగతివైపు పయనం సాగిస్తున్నదని చెప్పడానికి సంతోషంగా ఉంది. సంపద సృష్టించడం . సృష్టించిన సంపదను ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి వినియోగించేందుకు కృషి చేస్తున్నాం. ఈ పండుగ వేళ జిల్లా సమగ్రాభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి మీకు తెలియచేడానికి సంతోష పడుతున్నాను. అని అన్నారు. **భూ భారతి:-** ధరణిస్థానంలో రెవిన్యూ పరిపాలనలో సురక్షిత, వినూతనమైన అత్యాధునిక ఆన్లైన్ పోర్టల్ భూ భారతి ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా 223 గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. ఈ సదస్సుల్లో 53 వేల 763 దరఖాస్తులు స్వీకరించి వచ్చిన ప్రతి ధరఖాస్తుకు నోటీసులు జారీ చేశాం. ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహిస్తూ అర్హులకు భూ పట్టాలు జారీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నాం. అని తెలిపారు. **ఇందిరమ్మ ఇండ్లు :-** నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం చేపట్టాం. మొదటిదశలో ఇంటి స్థలం ఉన్న నిరుపేదలను ప్రామాణికంగా తీసుకుని 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాం. జిల్లాకు 3 వేల 512 ఇండ్లు మంజూరు కాగా, 2 వేల 324 ఇండ్లు గ్రౌండ్ అయ్యాయి. 922 ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉండగా ఇప్పటి వరకు 8 కోట్ల 28 లక్షలు చెల్లించాం. **రైతు భరోసా :-** రైతు భరోసా మొత్తాన్ని ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచడంతో పాటు తొలకరి ప్రారంభంలోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసి రైతులకు వెన్నుదన్నుగా నిలవడంతో రైతాంగంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. జిల్లాలో లక్షా 15 వేల 963 మంది రైతులకు 139 కోట్ల 54 లక్షల 73 వేల రూపాయలు పెట్టుబడి సాయం అందించాం. రుణభారం తీరి, పెట్టుబడి చేతికందడంతో గ్రామ గ్రామాన పండుగ వాతావరణం నెలకొంది. **రుణ మాఫీ :-** జిల్లాలో 29 వేల 683 మంది రైతులకు 299 కోట్ల 34 లక్షల 47 వేల రూపాయలు రుణ మాఫీ చేశాం. 72 వేల 188 మంది పట్టాదారు పాసు పుస్తకం కలిగిన రైతులకు రైతు బీమా నమోదు చేశాం. ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ రైతు బీమా అమలు చేస్తున్నాం. రైతు బీమాలో నమోదు కాబడి మరణించిన 371 మంది రైతులకు గాను 307 మంది రైతుల కుటుంబ సభ్యులకు 15 కోట్ల 35 లక్షల రూపాయలు బీమా నిధులు చెల్లించాం. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా కోటి 36 లక్షల 57 వేల రూపాయలతో 50 శాతం రాయితీపై రైతులకు వివిధ వ్యవసాయ పరికరాలు అందచేశాం. సీజన్ ముందుగానే ప్రారంభం కావడంతో రైతుసోదరులకు విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాం. విత్తనాలు, ఎరువుల విక్రయ పర్యవేక్షణకు టాస్క్ ఫోర్సు టీములు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకున్నాం. నకిలి విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే పిడి యాక్టు నమోదు చేస్తున్నాం. **వ్యవసాయంలో డ్రోన్లు వినియోగం :-** మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయరంగంలో రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన విస్తృత వినియోగానికి చర్యలు చేపట్టాం. రైతుల పంట ఉత్పాదకతను పెంచడంతో పాటు సమయం, ఖర్చు ఆదా చేయడానికి డ్రోన్ల వినియోగం చాలా కీలకం. డ్రోన్ల సాయంతో విత్తనాలు చల్లడం, ఎరువులు, కీటకనాశక పురుగు మందులు పిచికారీ చేయడం, పంటల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడం సులభతరం అవుతుంది. డ్రోన్ల వినియోగం వల్ల పంటలపై రసాయనాలు సమానంగా చల్లడంతో పాటు పంటల నాణ్యత పెరుగుదలకు దోహదపడుతుంది. డ్రోన్ల వినియోగంపై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశాం. 9 లక్షలతో కొనుగోలు చేసిన 12 డ్రోన్లు మండలానికి ఒకటి చొప్పున సహకార సంఘాలకు, మహిళా స్వయం సంఘాల సభ్యులకు అందచేయనున్నాం. **ఉద్యాన శాఖ:-** పండ్ల తోటల పెంపకానికి 3 వేల 3 ఎకరాలకు 3 కోట్ల 16 లక్షలు మంజూరు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు ఒక వేయి 9 ఎకరాలకు 506 మంది రైతులను ఎంపిక చేశాం. ఆయిల్ పామ్ పథకానికి 2 వేల 500 ఎకరాలు లక్ష్యం కాగా, 243 ఎకరాల్లోని 89 మంది రైతులు సాగు చేపట్టారు. ఆయిల్పమ్ పంట కొరకు 2 వేల 850 ఎకరాలు బిందు సేద్యం పరికరాలు ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 140 ఎకరాలకు 49 మంది రైతులకు బిందు సేద్యం పరికరాలు అందచేశాం. ఇతర పంటలకు ఒక వేయి 163 ఎకరాలకు బిందు మరియు 375 ఎకరాలు తుంపర సేద్యం లక్ష్యం కాగా, ఇప్పటి వరకు ఒక వేయి 159 ఎకరాలకు 453 మంది రైతులకు బిందు మరియు తుంపర సేద్యం పరికరాలు అందించాం. కూరగాయల పందిళ్లకు 30 యూనిట్ల లక్ష్యానికి 15 లక్షలు మంజూరు కాగా, 18 యూనిట్లుకు 9 లక్షలు 12 మంది రైతులకు అందించాం. **మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం :-** ఈ పథకంతో ఆర్టీసిలో ఆక్యుపెన్సీ రేటు గణనీయంగా పెరిగింది. మహాలక్ష్మి పథకం ఆడబిడ్డలకు ఆర్థిక భారం తగ్గడంతో ఆనందకర జీవితానికి అలంబన అయ్యిందని చెప్పడానికి సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ఆర్టీసి సిబ్బందిని అభినందిస్తున్నాను. జిల్లాలో ఇప్పటి వరకు కోటి 49 లక్షల మంది మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణాలు చేయగా 76 కోట్ల 75 లక్షల రూపాయలు ఆదా జరిగింది. **పౌర సరఫరాల శాఖ :-** పేద ప్రజల ఆహార భద్రతకు 277 చౌక దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. జిల్లాలో మొత్తం లక్షా 25 వేల 589 రేషన్ కార్డులు ద్వారా 3 లక్షల 65 వేల 10 మంది కుటుంబ సభ్యులు నమోదయ్యారు. వీరికి ప్రతి నెలా 2 వేల 365 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నాం. ఒక లక్షా 16 వేల 198 ఆహార భద్రతా కార్డు దారులకు ప్రతి సభ్యునికి 6 కిలోలు చొప్పున సభ్యుల పరిమితి లేకుండా ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నాం. 9 వేల 355 అంత్యోదయ కార్డుదారులకు ప్రతి నెలా ఉచితంగా 35 కిలోలు, అదేవిధంగా 36 అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోలు చొప్పున ఉచితంగా బియ్యం ఇస్తున్నాం. జిల్లాలోని 49 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని 5 వేల 774 మంది విద్యార్థులకు ప్రతి నెలా 669 క్వింటాళ్లు, 439 పాఠశాలల్లోని 25 వేల 250 మంది విద్యార్థులకు 721 క్వింటాళ్లు మరియు 512 అంగన్వాడీ కేంద్రాలకు ప్రతి నెలా 204 క్వింటాళ్లు పోర్టిఫైడ్ సన్నరకం బియ్యం సరఫరా చేస్తున్నాం. **నూతన రేషన్ కార్డులు:** రేషన్ కార్డుల పంపిణీ పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక. ఆకలి తీర్చే ఆయుధం. రాష్ట్రంలో నిరుపేదలంతా సుభిక్షంగా ఉండాలనే ఆలోచనతో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు జారీ చేస్తున్నాం. జిల్లాలో 12 వేల 245 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేశాం. వీటిలో 35 వేల 961 మంది కుటుంబ సభ్యులు నమోదై ఉన్నారు. అలాగే 24 వేల 104 మంది అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేశాం. ఇట్టి మంజూరుతో దాదాపు 60 వేల 65 మంది సభ్యులు లబ్ది పొందుతున్నారు. రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తూ పేదల కడుపు నింపుతున్నాం. **మహాలక్ష్మి గ్యాస్ పథకం:-** ఈ పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు సబ్సిడిపై ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 68 వేల 105 మంది లబ్దిదారులకు ఇప్పటి వరకు 2 లక్షల 36 వేల 243 గ్యాస్ సిలిండర్లు అందించి 6 కోట్ల 55 లక్షల రూపాయలు సబ్సిడిని చెల్లించాం. **ధాన్యం సేకరణ :-** మన జిల్లాలో వానాకాలం పంట లక్షా 4 వేల 210 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి 241 కోట్ల 13 లక్షల రూపాయలు నేరుగా నగదును రైతుల బ్యాంకు ఖాతాలకు జమచేశాం. సన్నరకం ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్నాం. యాసంగిలో లక్షా 9 వేల 702 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 253 కోట్ల 36 లక్షల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేశాం. యాసంగి పంటకు కూడా క్వింటాకు 500 రూపాయలు బోనస్ చెల్లించాం. **విద్యుత్ శాఖ :-** వ్యవసాయంతో పాటు మిగిలిన రంగాలకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు ఇస్తున్నాం. జిల్లాలో 46 వేల 440 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చాం. వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా కొరకు 25 కోట్ల 75 లక్షలతో అభివృద్ధి చేశాం. భూపాలపల్లిలో 2 కోట్ల 81 లక్షల అభివృద్ధి పనులు, 80 అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశాం. రెండు వందల లోపు విద్యుత్ వినియోగించుకున్న 56 వేల 79 మంది వినియోగదారులకు 27 కోట్ల 89 లక్షలు ప్రభుత్వమే చెల్లింపు చేసింది. 250 యూనిట్లులోపు విద్యుత్ వినియోగించుకున్న ఒక వేయి 234 మంది సెలూన్, లాండరీ, ధోభీ ఘాట్ వినియోగదారులకు, 206 సియం గిరివికాస వ్యవసాయ బావులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. **సహకార శాఖ :-** జిల్లాలోని రెండు సహకార సంఘాలలో నమోదు చేయబడిన 761 సంఘాల సభ్యులకు వివిధ రకాల సేవలను అందిస్తున్నాం. 110 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 9 వేల 442 మంది రైతులకు 49 కోట్ల 32 లక్షల రూపాయలు రుణాలు అందించాం. కొత్తపల్లిగోరి, పలిమెల మండలాల్లో వ్యవసాయ పరపతి సంఘాలు ఏర్పాటు చేయనున్నాం. కామన్ సర్వీసు కేంద్రాల ఏర్పాటు ద్వారా 27 రకాల ఆన్లైన్ సేవలు అందిస్తున్నాం. **ఉపాధి హామి పథకం:-** ఈ ఆర్థిక సంవత్సరంలో 20 లక్షల 49 వేల 200 పనిరోజులు కల్పన లక్ష్యం కాగా ఇప్పటి వరకు 6 లక్షల 68 వేల 460 పనిరోజులు పూర్తి చేయడం జరిగింది. కూలీలకు సగటు కూలి 224 రూపాయలు రావడం జరిగింది. ఇప్పటి వరకు కూలీలకు 11 కోట్ల 45 లక్షల 24 వేల రూపాయలు చెల్లించాం. **గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ - సెర్ప్ :-** గ్రామీణ ప్రాంత ప్రజల పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర విభాగాలు పని చేస్తున్న గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో ఉన్న సమ్మక్క-సారక్క మహిళా జిల్లా సమాఖ్యలో 84 వేల 145 మంది మహిళలు, అదేవిధంగా 364 గ్రామ సంఘాల్లో 8 వేల 120 సంఘాలు నమోదై ఉన్నాయి. **పింఛన్లు :-** సామాజిక భద్రతా పథకం ద్వారా దివ్యాంగులకు 4 వేల 16 రూపాయలు, ఇతరులకు 2 వేల 16 రూపాయలు చెల్లిస్తున్నాం. జిల్లాలో 55 వేల 822 పింఛను దారులకు 13 కోట్ల 40 లక్షల రూపాయలు చెల్లిస్తున్నాం. సదరం క్యాంపులు నిర్వహిస్తూ దివ్యాంగులకు సదరం ధృవీకరణ పత్రాలు జారీ చేస్తున్నాం. **బ్యాంకు లింకేజి:-** ఈ ఆర్థిక సంవత్సరానికి 6 వేల 827 సంఘాలకు 257 కోట్ల 9 లక్షలు బ్యాంకు లింకేజి లక్ష్యం కాగా ఇప్పటి వరకు 892 సంఘాలకు 80 కోట్ల 23 లక్షల రూపాయలు మంజూరు చేశాం. **స్త్రీ నిధిలి :-** గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాధులు పెంపునకు చేపట్టిన ఈ పథకానికి 28 కోట్ల రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 5 కోట్ల 30 లక్షలు మంజూరు చేశాం. చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లో మిర్చి పండించే 381 మహిళా రైతులకు 3 లక్షల మంజూరుతో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చేర్పాటు చేశాం. 10 మండలాల్లో కస్టం హైరింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశాం. **ఇందిర మహిళా శక్తి:-** మహిళల ఆర్థిక స్వావలంబనకు మహిళాశక్తి చేపట్టాం. మహిళా శక్తి క్యాంటీన్లు బ్రాండ్ గా ఎదిగి ఆదర్శంగా నిలిచేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, మహాదేవపూర్, కాటారం, మోరంచపల్లి మరియు పర్లపల్లిలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. **ఇందిర మహిళా శక్తి కుట్టు శిక్షణ కేంద్రాలు :-** 5 మండలాల్లో ఇందిరా మహిళా శక్తి కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టిస్తున్నాం. దీని ద్వారా మహిళా సంఘాలకు 13 లక్షల 47 వేల 450 రూపాయలు ఆదాయం సమకూరింది. **విద్యా శాఖ :-** ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన, నాణ్యమైన విద్యా బోధనకు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మరమ్మత్తు పనులు చేపట్టాం. ఈ విద్యా సంవత్సరం 420 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 19 వేల 508 మంది విద్యార్థులకు లక్షా 42 వేల 210 ఉచిత పాఠ్య పుస్తకాలు, లక్షా 79 వేల 12 వ్రాత పుస్తకాలు, 30 వేల 235 వర్కు పుస్తకాలను పంపిణీ చేశాం. 19 వేల 508 మంది విద్యార్థులకు రెండు జతల ఉచిత దుస్తులు పంపిణీ చేశాం. విద్యార్థులలో పఠనా నైపుణ్యాలను మెరుగుపరచేందుకు 286 ప్రాథమిక, 44 ప్రాథమికోన్నత పాఠశాలల్లో లైబ్రరీ పుస్తకాలను అందుబాటులో ఉంచాం. భాషా, గణిత శాస్త్రాలలో విద్యార్థుల అభ్యసన పురోగతి సాధనకు 6 ప్రాథమిక పాఠశాలల్లో ఎఎక్సెల్ ఏఐ కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు ద్వారా బోధన చేపట్టాం. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచే లక్ష్యంతో 7 పిఎంశ్రీ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేశాం. పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా పాఠశాలల్లో 13 వేల 745 మొక్కలు నాటడం జరిగింది. **ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖలు :-** జిల్లాలోని 62 వసతి గృహాల్లోని విద్యార్థులకు కామన్ డైట్ అమలు చేస్తున్నాం. ఆహార నాణ్యత పరిశీలనకు ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేశాం. సంక్షేమ, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార తనిఖీలు నిర్వహించడం, నాణ్యత పరిశీలనకు ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమాన్ని చేపట్టాం. ప్రత్యేక అధికారులు వారంలో 3 రోజులు విద్యార్థులతో సహపంక్తి భోజనాలు చేసి నాణ్యత, సౌకర్యాలు కల్పనకు చర్యలు చేపట్టాం. డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచాం. ఈ శాఖలు ద్వారా విద్యనభ్యసించే విద్యార్తులకు పోస్ట్, ప్రీ మెట్రిక్, బెస్ట్ అవైలబుల్, ఇతర దేశాల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి అమలు చేస్తున్నాం. **వైద్య ఆరోగ్య శాఖ :-** ప్రజలకు కార్పోరేట్ వైద్య సేవలు అందించేందుకు 5 లక్షల పరిమితి ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచాం. ఈ పథకం ద్వారా 3 వేల 905 మందికి 16 కోట్ల 38 లక్షల విలువైన వైద్య సేవలు అందించాం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేసేందుకు గర్భిణిల నమోదు చేపట్టాం. ఫలితంగా 92 శాతం గర్భిణీల నమోదు జరిగింది. ఒక వేయి 142 ప్రసవాలు జరుగగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 798 ప్రసవాలు జరిగాయి. అసంక్రమిత వ్యాధుల నియంత్రణలో భాగంగా లక్షా 41 వేల 946 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నాం. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఇంటింటి సర్వే చేస్తూ వ్యాధుల నియంత్రణ చర్యలు చేపట్టి 244 మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించాం. 108 ద్వారా 4 వేల 820 మందికి అత్యవసర వైద్య సేవలు అందించాం. టి హబ్ ద్వారా 67 వేల 354 మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాం. జిల్లాలో 65 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేశాం. మహాదేవపూర్ ఆరోగ్య కేంద్రంలో ఒక వేయి 125 మందికి డయాలసిస్ సెషన్లు నిర్వహించి 28 మందికి వైద్య సేవలు అందించాం. **ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సిటి స్కాన్ యంత్రం ఏర్పాటు :-** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన, అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 14 కోట్ల రూపాయలతో సిటి స్కాన్ యంత్రం ఏర్పాటు చేస్తున్నాం. సిటి స్కాన్ యంత్రం ఏర్పాటుతో ప్రజలు స్కానింగ్ సేవలకు వరంగల్, హైదరాబాదు వంటి నగరాలకు సుదూర ప్రాంతం వెళ్లాల్సిన పరిస్థితి తగ్గుతుంది. సిటి స్కాన్ యంత్రం ఏర్పాటు పనులు పూర్తి కాగా త్వరలోనే ప్రారంభోత్సవం నిర్వహించి ప్రజలకు సిటి స్కాన్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురానున్నాం. **మహిళా శిశు వయోవృద్ధుల మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ:-** రెండు ఐసిడిఎస్ ప్రాజెక్టుల ద్వారా 644 అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించ బడుతున్నాయి. సాక్షం అంగన్వాడీ క్రింద 3 లక్షలతో 31 పోషణ వాటికలు, 8 లక్షలతో వర్షపునీటి సంరక్షణ చర్యలు, 5 లక్షలతో మంచినీటి ప్లాంట్లు ఏర్పాటు చేశాం. 12 లక్షల 50 వేలతో ఎల్ఎస్ఈడి టివిలు, 13 లక్షల 5 వేలతో ఆటవస్తువులు, సౌకర్యాలు కల్పన జరిగింది. 3 వేల 558 మంది చిన్నారులకు యూనిఫామ్స్ ఇవ్వడం జరిగింది. మహాముత్తారం, పలిమెల మండలాల్లో 13 నూతన అంగన్వాడీ కేంద్రాలకు అలాగే 3 అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తులకు 2 కోట్ల 17 లక్షల 75 వేల రూపాయలు మంజూరు చేశాం. ఇందిరమ్మ అమృత పథకం ద్వారా 642 అంగన్వాడీలలో 14-18 సంవత్సరాల వయస్సున్న 9 వేల 870 మందికి పల్లి చిక్కీలు, మిల్లెట్ చిక్కీలు అందిస్తున్నాం. 28 మంది దివ్యాంగులకు 19 లక్షల 50 వేల విలువ గల ఉపకరణాలు అందచేశాం. ఒక కోటి 10 లక్షల రూపాయలతో పిల్లల వసతి కొరకు చిల్డ్రన్ హోరీం నిర్మిస్తున్నాం. **యాస్పిరేషన్ అవార్డు:-** మన జిల్లాకు యాస్పిరేషన్ అంశాలలో రాష్ట్రస్థాయిలో అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు శ్రీ జిష్ణుదేవ్ వర్మగారి చేతులు మీదుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గారు అవార్డు తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ లక్ష్యం మేరకు యంత్రాంగం కృషి చేస్తే అవార్డులు వరిస్తాయని నిరూపించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గారిని, జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను. మన జిల్లా యాస్పిరేషన్ నుండి ఇన్స్పిరేషన్ జిల్లాగా అభివృద్ధి చెంది రోల్ మోడల్ గా నిలవాలని ఈ సందర్భంగా ఆకాంక్షిస్తున్నాను. **సరస్వతి పుష్కరాలు :-** మే 15 నుండి 26వ తేదీ వరకు కాళేశ్వరంలో నిర్వహించిన సరస్వతి పుష్కరాలు కుంభమేళాను తలపించాయి. అశేష భక్తజనంతో కాళేశ్వరం జనసంద్రంగా మారింది. 30 లక్షల మందికి పైగా భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి సరస్వతి మాతా ఆశీస్సులు, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే నేతృత్వంలో జిల్లా యంత్రాంగం 12 రోజుల పాటు అలుపెరగని నిర్విరామ సేవలు ఫలితంగా పుష్కరాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర ఏర్పాటు తదుపరి జరిగిన మొట్ట మొదటి సరస్వతి పుష్కరాలు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పుష్కరాలు నిర్వహించింది. పుష్కరాలను సమర్ధవంతంగా నిర్వహించిన సందర్భంగా జిల్లా యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే కాలం. నియంత్రణకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత అత్యంత ముఖ్యం. పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దరిచేరని ఆరోగ్య సమాజం రూపుదిద్దుకుంటుంది. ప్రజలు ఆరోగ్య జీవితాన్ని గడిపేందుకు ప్రతి ఇల్లు పరిశుభ్రతతో, మొక్కలతో నందనవనం కావాలి. ప్రతి కుటుంబం తు.చ. తప్పక ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రై డేలు నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేయాలని కోరుతున్నాను. మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న మన జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డికి, పార్లమెంటు, శాసనమండలి, శాసనసభ్యులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. తదుపరి విశిష్ట సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికు ప్రశంషా పత్రాలు అందచేశారు. గత సంవత్సర 10వ తరగతి, ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రశంషా పత్రాలు అందచేశారు. కార్యక్రమం అనంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమాచార, వైద్య, సంక్షేమ, ఉద్యాన, వ్యవసాయ, మత్స్య శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అటవీ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటన్ సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో రవి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రజలు, విద్యార్ధిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కాటారం, ఆగస్టు -15:(ది క్రైమ్ న్యూస్):** కాటారం తహసిల్దార్ కార్యాలయంలో 79వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ నాగరాజు, నయాబ్ తాసిల్దార్ రామ్మోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం తాసిల్దార్ నాగరాజు, నయాబ్ తాసిల్దార్ రామ్మోహన్, చేతుల మీదుగా విద్యార్థినులకు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు పెన్నులను అందజేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ఉన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవలకు గుర్తింపు





**ధర్మపురి, ఆగస్టు 15, (ది క్రైమ్ న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్ లు పురస్కారం అందుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్ లకు ఉత్తమ సేవా పురస్కారంను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. వీరికి పలువురు అధికారులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**భూపాలపల్లి, ఆగస్టు -15: (ది క్రైమ్ న్యూస్):** 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవమును పురస్కరించుకొని జిల్లాప్రజా పరిషత్ జయశంకర్ భూపాలపల్లి కార్యాలయ ప్రాంగణములో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య కార్యనిర్వహణ అధికారి విజయ లక్ష్మీ గారిచే పతాక ఆవిష్కరణ జరిగింది. ఇట్టి కార్యక్రమంలో యం.పి.డి.ఓ, యం.ఈ.ఓ, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రినిటీలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటీ సిబిఎస్ఈ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ దాసరి మమతా రెడ్డి హాజరై చిన్నారుల నృత్యాలను తిలకించారు. చిన్నారుల గోపిక శ్రీకృష్ణుల వేషధారణ అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కిరాణా దుకాణాల్లో మద్యం అమ్మకాలు... ముగ్గురిపై కేసు నమోదు

**తిమ్మాపూర్, ఆగస్టు 15,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ చౌరస్తాలో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుపుతున్న కిరాణా దుకాణాలపై శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీసులు దాడులు జరిపారు.అల్గునూరు చౌరస్తా వద్ద చాలా రోజులుగా రాత్రి వేళ కిరాణా దుకాణాల్లో మద్యం అమ్ముతూ సమస్యలు సృష్టిస్తున్నారన్న పక్కా సమాచారంతో జరిపిన దాడుల్లో ముంజ మంజయ్య,ముంజ లక్ష్మణ్, బుర్ర లక్ష్మణ్ లను అదుపులోకి తీసుకుని వారి వద్ద 32,960రూపాయల విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలుపుతూ ఎవరైనా చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే కేసులు తప్పవని ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

# పసుపు పాలా..? పసుపు నీళ్లా..?

## ఆరోగ్యానికి ఏది బెటర్.. అసలు విషయం తెలిస్తే..



పసుపులో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. అందుకే పసుపును ఆయుర్వేదంలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. వాస్తాయి.. పసుపు ఒక మసాలా దినుసు.. దీనిని పురాతన కాలం నుంచి వంటలలో ఉపయోగిస్తున్నారు. పుసుపు వివిధ జీవన ప్రక్రియలకు తోడ్పడే యాంటీ బయోటిక్, కాన్సర్ నిరోధక, ఇన్ఫ్లమేషన్ నిరోధించేవి, ట్యూమర్ కలుగకుండా వుండే, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు.. అనేక వ్యాధులతో పోరాడటానికి, మంచి ఆరోగ్యాన్ని అంటే మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది. అయితే, పసుపు ప్రయోజనాలను పొందే విషయానికి వస్తే, రెండు ప్రసిద్ధ ఎంపికలు ఉన్నాయి.. చాలా మంది పసుపు పాలు లేదా పసుపు నీరు.. తీసుకుంటూ ఉంటారు. ఇవి రెండూ కూడా ఆరోగ్యానికి మంచిదే.. రెండు పానీయాలు చాలా ప్రయోజనాలను అందిస్తాయి.. అయితే ఏది మంచిది? దేని వల్ల ఎక్కువ ప్రయోజనాలు అందుతాయి అనే విషయాలపై తరచూ సందేహం వ్యక్తమవుతుంటుంది.. పసుపును ఎలా తీసుకున్నా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని.. అయితే.. వ్యక్తిగత అవసరాలు.. పానీయాల నుంచి మీరు పొందాలనుకుంటున్న ఆరోగ్య ప్రయోజనాలపై మీ ఎంపిక ఆధారపడి ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.పసుపు పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు.. శోథ నిరోధక లక్షణాలు: పసుపులో కర్కుమిన్ ఉంటుంది.. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. పసుపు పాలు తీసుకోవడం వల్ల కీళ్లనొప్పులు, కీళ్ల వాతం ఇంకా వంటి ఇన్ఫ్లమేటరీ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇమ్యూనిటీ బూస్టర్: పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.. ఇంకా రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు ఉన్నాయి. పసుపు పాలు క్రమం తప్పకుండా తాగడం వల్ల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయవచ్చు. ఇది శరీరం అంటువ్యాధులు, పలు వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. మెరుగైన జీర్ణక్రియ: పసుపు పిత్త ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. పసుపు పాలు అపానవాయువు, గ్యాస్, అజీర్ణం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి.నిద్రను మెరుగుపరుస్తుంది : వెచ్చని పాలు శాంతపరిచే ప్రభావాన్ని కలిగి ఉంటాయి. పసుపుతో కలిపినప్పుడు, ఇది విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది.. ఇంకా నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. పసుపు నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు.. నిర్విషీకరణ: పసుపు కాలేయాన్ని శుభ్రపరచడానికి, శరీరంలోని మొత్తం నిర్విషీకరణ ప్రక్రియను మెరుగుపరచడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉంది.. బరువు నియంత్రణ: జీవక్రియను నియంత్రిస్తుంది. ఇంకా వాపును తగ్గించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఆరోగ్యకరమైన చర్మం: పసుపు నీరు తాగడం వల్ల దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాల వల్ల క్లియర్, గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చు. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: పసుపు పాలు వలె, పసుపు నీరు కూడా పిత్త ఉత్పత్తిని పెంచడం, జీర్ణవ్యవస్థలో మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియకు సహాయపడుతుంది.

# జాతీయ పతాకాన్ని అవమానించిన ఫారెస్ట్ అధికారి స్ ఐ అఖిలేష్

- మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసేటప్పుడు కూడా బూటు వేసుకోవచ్చా?
- బూట్లు విప్పకుండా జాతీయ జెండా ఆవిష్కరణ





**మర్రిగూడ, ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** మర్రిగూడ, ఎన్నో త్యాగ ఫలితాలు స్వాతంత్ర సమరయోధుల వీర మరణాల అనంతరం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని సాధించుకున్నాము. భారతదేశ పట్ల భారత రాజ్యాంగం పట్ల భారతీయ పౌరులుగా ప్రతి ఒక్కరు బాధ్యతగా భారతదేశ త్రివర్ణ పతాకాన్ని గౌరవించడం ప్రాథమిక విధి. జెండా పండుగ వస్తే చిన్నపిల్లాడు సైతం బాధ్యతగా నమస్కరిస్తూ దేశ జాతీయ గీతాన్ని, గేయాన్ని ఆలపిస్తాడు. మరి అటువంటి సందర్భంలో అధికారులు తప్పులు చేస్తే దీన్ని ఏ విధంగా తీసుకోవాలి. భారత స్వాతంత్రం గురించి జాతీయ త్రివర్ణ పతాక గొప్పతనాన్ని గురించి భావి భారత పౌరులకు చెప్పాల్సిన అధికారులే తప్పులు చేస్తే ఎలా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే మర్రిగూడ మండల ఫారెస్ట్ సెక్షన్ అధికారి అఖిలేష్ మహెూన్నత చరిత్ర కలిగిన భారత త్రివర్ణ పతాకాన్ని కాళ్లకు బూట్లు వేసుకొని ఆవిష్కరించడం విమర్శలకు తావిస్తోంది. కంచె చేను మేసే విధంగా మిగతా పౌరులకు బుద్ధులు చెప్పాల్సిన అధికారులే తప్పులు చేస్తే ఎలా..? ఏమాత్రం భారత స్వాతంత్రం పై అవగాహన లేకుండా బాధ్యతారహితంగా ఫారెస్ట్ అధికారి వ్యవహరించడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఫారెస్ట్ ఆఫీసర్ స్ ఐ అఖిలేష్ వివరణ కోరగా....** ప్రోటోకాల్ ప్రకారం ఫారెస్ట్ ఆఫీసర్స్ ఎవరైనా పూర్తి యూనిఫామ్. బూట్లు విప్పకుండా నె జాతీయ జెండా ఆవిష్కరిస్తారు. చిత్రపటానికి పూలమాల వేసేటప్పుడు కొబ్బరికాయ కొట్టేటప్పుడు మాత్రమే పూర్తి యూనిఫామ్ చేయవచ్చు అని తెలిపారు. మరి మీరు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసేటప్పుడు కొబ్బరికాయ కొట్టేటప్పుడు కూడా షో వేసుకొని ఉన్నారు. అని అడగగా ఫోన్ కట్ చేశారు.

# అదీ లెక్క.. ఇది తింటే రక్తం పలుచుగా అవుతుంది.. గుండె జబ్బులు పరార్



ఈ మధ్య చిన్న వయసులోనే గుండె జబ్బులు వస్తున్నాయ్.. తక్కువ ఏజ్‌లోనే బీపీ సమస్యలు వెంటాడుతున్నాయ్. ఈ కారణాలతో రక్తం చిక్కబడుతోంది. ఆ రక్తాన్ని గుండె సరిగ్గా పంప్ చేయలేకపోతుంది. దీంతో రక్త ప్రసరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రక్తం పలుచగా ఉంటేనే..గుండె పంప్ చేసేందుకు ఈజీ అవుతుంది. అందుకే ఈ మధ్య కాలంలో కొంతమంది సమస్యలు ఉన్నా, లేకపోయినా రక్తాన్ని పలుచన చేసే మెడిసిన్ వాడుతున్నారు. గుండె సమస్యలు, హైబీపీ వంటి సమస్యలు ఉన్నవారు.. ఇవి ఒకసారి మొదలెడితే లైఫ్ లాంగ్ వాడాల్సి ఉంటుంది. మీ లైఫ్ స్టైల్ మార్చుకోకపోతే.. జీవితం కాలం ఈ మెడిసిన్ వాడాల్సి ఉంటుంది. ప్రధానంగా తక్కువ నీరు తాగడం, ఎక్కువ ఉప్పు వినియోగం.. నూనె, నెయ్యి లాంటివి ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తం చిక్కగా అవుతుంది. ఆయిల్ లేకుండా, ఉప్పు లేకుండా.. రా ఫుడ్ ఎక్కువ తీసుకోవడం వల్ల రక్తం పలుచగా అవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్, ఈవెనింగ్ ఎక్కువ ఉడకని ఆహారానికి ప్రాధాన్యత ఇస్తూ.. మధ్యాహ్నం ఉడికిన ఫుడ్ తిన్నా అందులో ఉప్పు లేకుండా చూసుకుంటే రక్తం చిక్కబడటం ఆగుతుందని చెబుతున్నారు. ఇలా ఫాలో అయితే నెలా, రెండు నెలల తర్వాత మెడిసిన్ మానిసేనా ఇబ్బంది ఉండదని ప్రకృతి వైద్యులు మంతెన చెబుతున్నారు. ఎప్పుడైనా పండక్కి, పబ్బానికి ఉప్పు ఉన్న ఆహారం తింటే పర్లేదు కానీ.. రోజూ ఉప్పు తగినంత వేసిన ఆహారం తింటే తిప్పలు తప్పవంటున్నారు. మనిషి ఆరోగ్య వ్యవస్థను పాడు చేయడానికి ఉప్పే ప్రధాన కారణమని ఆయన అంటున్నారు. మనం తినే ఆహారమే మన హెల్త్‌నుడిపెండ్ చేస్తుందని చెబుతున్నారు.

# ప్రభుత్వ విద్యార్థులకు దాతల నగదు పురస్కారం



**మానకొండూర్, ఆగస్టు 15,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం నగదు ప్రోత్సాహాన్ని దాతలు అందజేశారు.ఇంగ్లీష్ మీడియం నుండి కె.శివ సాయి, వరుణ్ సందేశ్, తెలుగు మీడియం నుండి ,కె. రాజు, ఇ. శ్రీశాంత్, ఉర్దూ మీడియం నుండి సోఫియా ఫాతిమా, జోహా ఫాతిమా విద్యార్థులకు మొదటి స్థానం 2వేలు,రెండవ స్థానం 15వందల చొప్పున రిటైర్డ్ ఆర్డీవో నూనె వెంకన్న జ్ఞాపకార్థం కుమారుడు విజయ్ విద్యార్థులకు అందజేశారు.అలాగే ఇద్దరు విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె.లక్ష్మణ్‌బీభౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు వి. రాజ్యలక్ష్మి వెయ్యి రూపాయలు, ఉర్దూ ఉపాధ్యాయులు తరుణ్ణుమ్ నజీమా 500/- చొప్పున అందరు విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాసి శ్రీనివాస్, దాత విజయ్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ బదులుగా వైట్‌రైస్ తింటున్నారా.? ఇది తప్పక తెలుసుకోండి.!



ఈ ఉరుకుల పరుగుల జీవితంలో పొద్దున్న లేచిన మొదలు.. నైట్ నిద్రపోయేవరకు ఎవరు ఏమి చేస్తున్నారో..? ఏ టైంకి ఏది తింటున్నారో.? ఎవ్వరికీ అర్థం కావట్లేదు. సాధారణంగా అందరూ మార్నింగ్ 10 గంటలలోపు టిఫిన్ తింటుంటే.. ఈకాలం యువత దాదాపుగా 11 గంటలకు తమ బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తి చేస్తున్నారు. సరే ఇదంతా పక్కనపెట్టండి.. ఇప్పుడంటే టిఫిన్స్ అవి ఉన్నాయ్ గానీ.. కొన్ని సంవత్సరాల క్రితం మన పూర్వీకులు టిఫిన్ చేయకుండా ఉదయాన్నే వైట్ రైస్ తిని కూలీ పనులకు వెళ్తుండేవారట. ఆసమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇన్‌ఫ్యాక్ట్ మన కంటే..వారి శారీరిక బలమే ఎక్కువ అని చెప్పొచ్చు. అయితే ఇప్పటి జనరేషన్ టిఫిన్ బదులుగా అన్నం తింటే.. అధిక బరువు పెరుగుతారని.. అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతుంటారు. మరి ఇంతకీ ఉదయాన్నే అన్నం తినడం మంచిదా.? కాదా.? ఉదయాన్నే అన్నం తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. కానీ వైట్ రైస్ మోతాదు తక్కువ ఉండేలా చూసుకోవాలి. మనం పొద్దునే లేచిన వెంటనే శరీరానికి చురుకుదనం కావాలి. అలాగే శక్తి కూడా చాలా అవసరం. ఈసమయంలో బరువును కంట్రోల్ చేసుకోవాలనుకునే వారు.. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం పూట అన్నం తింటే.. రక్తంలోని చక్కెర స్థాయి కంట్రోల్‌లో ఉంటుంది. అయితే ఆ మార్నింగ్ సమయంలో అన్నం మోతాదు కూడా తక్కువ ఉండేలా చూసుకోవాలి. ఉదయం పూట అన్నం మోతాదు ఎక్కువగా ఉంటే.. లేనిపోని సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనా ఆహార పదార్థం ఏదైనా.. తక్కువ మోతాదులో తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది. ఆరోగ్యానికి మేలు చేస్తుందని.. ఏ ఆహారమైనా.. మోతాదుకు మించి తింటే.. లేనిపోనీ ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి..పైవార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

# వార్నీ వెల్లుల్లి తొక్కలకు ఇంతుందా..? తెలిస్తే.. ఇకపై భద్రంగా దాచుకోవాల్సిందే..!



వెల్లుల్లి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాని తొలగించిడంలో ఎంతో మేలు చేస్తాయి. ఇవన్నీ చర్మానికి ఎంతో మేలు చేకూరుస్తాయి. ఈ పొట్టును పేస్ట్‌లా తయారు చేసి దాంట్లో కాస్త నీళ్లు కలిసి వాడుకోవాలి. దీనిని దురద, పింపుల్స్ ఉన్నచోట రాసుకుంటే మంచి ఫలితం లభిస్తుంది. అలాగే అనారోగ్య సమస్యల బారిన పడకుండా రక్షిస్తుంది. ఇతర దీర్ఘకాలిక వ్యాధులను కూడా తొలగిస్తుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టండి. తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టండి. తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. జుట్టు రాలడం లేదా తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతుంటే, వెల్లుల్లి తొక్క నీరు ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టి, ఆపై ఈ నీటితో మీ జుట్టును కడగాలి. లేదా స్ప్రే బాటిల్‌లో పోసుకుని జుట్టుకు, మాడుకు బాగా స్ప్రే చేసుకోవాలి. చుండ్రు, పేండ్లు వంటి సమస్యలతో బాధపడేవారు వెల్లుల్లి పేస్ట్‌లో కొంచెం నీళు కలిపి తలకు బాగా పట్టించాలి. మరొక పద్ధతి కూడా ఉంది. వెల్లుల్లి తొక్కను వేయించి పొడి చేసి కొబ్బరినూనెలో కలిపి జుట్టుకు రాసుకుంటే తెల్లజుట్టు వేరు నుండే నల్లగా మారడం ప్రారంభమవుతుంది. పాదాల వాపును తగ్గించడానికి మార్కెట్లో వివిధ రకాల నూనెలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీరు వెల్లుల్లి తొక్కను ఉపయోగించడం ద్వారా ఈ నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఉదయం సాయంత్రం వెల్లుల్లి పొట్టులో తేనె వేసుకుని తీసుకుంటే ఆస్తమా నుంచి బయటపడొచ్చు. అలాగే కాళ్ల వాపుల నుండి కూడా వెల్లుల్లి పొట్టు రక్షిస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టాలి. బాగా మరిగిన నీరు గోరు వెచ్చగా ఉన్నప్పుడు మీ పాదాలను ఆ నీటిలో ఉంచండి. క్రమంగా, పాదాల వాపు, నొప్పి నుండి ఉపశమనం పొందుతారు.

# షుగర్ లెవల్స్ రోజరోజుకూ పెరిగిపోతున్నాయా..

## ఇలాచేస్తే కంట్రోల్ అవ్వడం ఖాయం!

ప్రస్తుత కాలంలో అనారోగ్య సమస్యలు ఎక్కువై పోతున్నాయి. కొత్త కొత్త సమస్యలు కూడా వస్తున్నాయి. ప్రస్తుత కాలంలో ఎక్కువగా అందరూ ఇబ్బంది పడే సమస్యల్లో డయాబెటీస్ కూడా ఒకటి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. డయాబెటీస్ ఉన్నవారు ఖచ్చితంగా కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ఈ వ్యాధి రోజురోజుకూ ముదిరి.. ప్రాణాల మీదకు తీసుకొస్తుంది. డయాబెటీస్‌కు ఇంకా సరైన మెడిసిన్ రాలేదు. కేవలం కొన్ని రకాల జాగ్రత్తలతో మాత్రమే నియంత్రణ చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకుంటే.. డయాబెటీస్‌ను కంట్రోల్ చేసుకోవచ్చు. మధుమేహాన్ని కంట్రోల్ చేసే ఆహారాల్లో పెరుగు కూడా ఒకటి. పెరుగు అనేది ఎంతో ఆరోగ్యకరమైనది. సరిగ్గా వాడుకుంటే పెరుగుతో ఎన్నో రకాల సమస్యలకు చెక్ పెట్టొచ్చని పలు అధ్యయనాల్లో తేలింది. పెరుగులో ఎన్నో పోషక విలువలు దాగి ఉన్నాయి. మరి ఇంత ఆరోగ్యకరమైన పెరుగుతో డయాబెటీస్‌ను ఎలా తగ్గించుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. పెరుగుతో షుగర్ కంట్రోల్.. పెరుగు శరీరానికి రక్షణ కవచంలా పని చేస్తుంది. చాలా మంది పెరుగును అన్నంతో కలిపి తింటారు. అలా కాకుండా.. డయాబెటీస్‌తో ఉన్నవారైనా, లేనివారైనా.. ప్రతిరోజూ ఒక కప్పు పెరుగును తినడం వల్ల డయాబెటీస్ బారిన పడకుండా ఉంటారు. ఉన్నవారు కూడా నెల రోజుల్లో తగ్గించుకోవచ్చని నిపుణులు వెల్లడించారు. ఇటీవల చేసిన కొన్ని అధ్యయనాల్లో ఈ విషయం బయట పడింది. కాబట్టి మీరు కూడా షుగర్ వ్యాధితో బాధ పడేవారు అయితే పైన చెప్పిన విధంగా ఫాలో అయి.. డయాబెటీస్‌ను కంట్రోల్ చేసుకోండి. పెరుగు తినడం వల్ల ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలా ఉన్నాయి. పెరుగుతో ఇతర బెనిఫిట్స్: 1. పెరుగును తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్య ఛాయలు, ముడతలు, మొటిమలు తగ్గి చర్మం కాంతివంతంగా తయారవుతుంది. అలాగే జుట్టు కూడా బలంగా, దృఢంగా ఉంటుంది. 2. నిత్యం పెరుగును తీసుకుంటే రక్తపోటు కంట్రోల్ అవుతుంది. అలాగే గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. 3. పెరుగును తీసుకోవడం వల్ల అన్ని రకాల పొట్ట సమస్యలు దూరం అవుతాయి. దీంతోమలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది. 4. నిత్యం పెరుగు తీసుకోవడం వల్ల వెయిట్ లాస్ అవుతారు. పెరుగులో ఫైబర్ కారణంగా.. కొద్దిగా తిన్నా కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. కాబట్టి ఈజీగా వెయిట్ లాస్ అవుతారు. 5. అదే విధంగా శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పెరుగు తింటే తక్షణమే శక్తి అంది.అలసట, నీరసం దూరం అవుతాయి.




# ఓటిటిలోకి వచ్చేస్తున్న సార్ మేడమ్

విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ నటించిన తాజా చిత్రం 'తలైవా తలైవి'. దీన్ని తెలుగులో 'సార్ మేడమ్' పేరుతో విడుదల చేశారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ కథ.. ఇప్పుడు ఓటీటీలో వినోదం పంచేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ఆగస్టు 22 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్టర్‌ను పంచుకుంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో యోగిబాబు, రోషిని హరిప్రియన్ తదితరులు నటించారు. కథేంటంటే.. ఆకాశవీరయ్య (విజయ్ సేతుపతి) చేయి తిరిగిన పరోటా మాస్టర్. సొంత ఊళ్లోనే కుటుంబంతో కలిసి హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. వీరయ్య కోసం పక్క ఊళ్లో ఒక సంబంధం చూస్తారు. ఆ అమ్మాయి పేరు రాణి (నిత్యా మేనన్). పెళ్లి చూపుల్లోనే ఆమెపై మనసు పారేసుకుంటాడు. తొలుత వీళ్ల పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించినా.. ఆ తర్వాత వాళ్ల కుటుంబ నేపథ్యాల గురించి నిజం తెలిసి ఆ సంబంధం వద్దనుకుంటారు. కానీ, అప్పటికే పీకల్లోతు ప్రేమలో మునిగిపోయిన వీరయ్య, రాణి పెద్ద వాళ్లను కాదని పారిపోయి పెళ్లి చేసుకుంటారు. కొత్తలో వాళ్ల వైవాహిక జీవితం సాఫీగానే సాగినా.. ఆ తర్వాత నుంచి గొడవలు మొదలవుతాయి. అవి ఓ దశ దాటాక చినికి చినికి గాలి వానలా మారి.. ఇరు కుటుంబాల గొడవగా మారుతుంది. దీంతో ఆకాశవీరయ్య – రాణి విడాకులు తీసుకునేందుకు సిద్ధపడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? అసలు నాయకానాయికల దాంపత్య జీవితంలో గొడవలకు కారణమేంటి? వారిద్దరూ తిరిగి ఒక్కటయ్యారా అన్నది చిత్ర కథ.




# గూఢాచారి సీక్వెల్‌గా జీ2

టాలీవుడ్ హిస్టరీలో ల్యాండ్ మార్క్‌గా నిలిచిపోయే సినిమాల జాబితాలో ముందు వరుసలో ఉంటుంది గూడఛారి. అడివిశేష్ టైటిల్ రోల్ పోషించిన ఈ మూవీ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే ఫ్రాంఛైజీలో ఈ చిత్రానికి కొనసాగింపుగా జీ2కూడా వస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మేజర్ సినిమాకు ఎడిటర్‌గా పనిచేసిన వినయ్ కుమార్ సిరిగినీడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా గన్స్ యాక్షన్ మూడ్‌లోకి దిగితే.. అంటూ డైరెక్టర్ వినయ్ కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు మేకర్స్. వినయ్ కుమార్ చేతిలో పిస్తోల్ పట్టుకున్న తాజా స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదల చేసిన జీ2 (ఉ2) ఫస్ట్ లుక్ పోస్టర్‌తోపాటు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియో సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచుతోంది. షూటింగ్ కొనసాగుతున్నట్టు తెలియజేశారు. అడివి శేష్ ఈ మూవీలో మరోసారి స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో కనిపించబోతున్నట్టు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియోతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా జీ2 చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు. జీ2 తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ విడుదల కానుంది.




## కూలీకి మిశ్రమ స్పందన

లోకేశ్ తదుపరి ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం రజినీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ కూలీ, భారీ అంచనాల మధ్య ఆగస్టు 14న రిలీజ్ కాగా, ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. క్రిటిక్స్, ఆడియన్స్ అభిప్రాయం ప్రకారం, 'లియో' కంటే కూడా వీక్ మూవీగా 'కూలీ' నిలిచింది. సినిమాకు సంబంధించిన కథ, స్క్రీన్‌ప్లే, ఎమోషనల్ కంటెంట్ లోపించడం వల్ల సినిమాలో లోకేశ్ మార్క్ కనిపించలేదని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 'కూలీ' చూసిన అనేక మంది అభిమానులు, నెటిజన్లు ఇది నిజంగానే లోకేశ్ కనగరాజే దర్శకత్వం వహించిన సినిమానా? అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వరుస హిట్లతో దూసుకెళ్లిన లోకేశ్‌కు, ఈ సినిమా మొదటి పెద్ద ఫ్లాప్ అయ్యిందని అనలిస్టులు పేర్కొంటున్నారు. కూలీ' విడుదలకు ముందు ప్రభాస్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు లోకేశ్ కనగరాజ్‌తో సినిమా చేయాలనే ఆసక్తి చూపించారు. ప్రభాస్‌తో 'ఖైదీ 2' తర్వాత సినిమా ఉంటుందని జోరుగా ప్రచారం జరిగింది. అలాగే, 'పెద్ది' తర్వాత రామ్ చరణ్ కూడా లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ లో ఓ సినిమా చేయనున్నట్లు– టాక్ వినిపించింది. కానీ 'కూలీ' ఫలితం వెలుగు చూడగానే ఈ ప్రాజెక్టులపై సస్పెన్స్ నెలకొంది. ఫామ్‌లో లేని దర్శకుడితో సినిమాలు చేసి రిస్క్ చేయకూడదనే ఆలోచనతో ఇద్దరూ వెనకడుగు వేసినట్టు ఇండస్ట్రీ టాక్. ఫలితాలతో సంబంధం లేకుండా లోకేశ్ కనగరాజ్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ 'ఖైదీ 2' ను త్వరలో సెట్స్ పైకి తీసుకెళ్లనున్నాడు. కార్తీ హీరోగా రూపొందే ఈ సీక్వెల్‌పై మంచి అంచనాలున్నాయి. కానీ 'కూలీ' ఫలితంతో అది ఎలా రూపుదిద్దుకుంటుందో చూడాలి.

# కూలీని డామినేట్ చేస్తున్న వార్ 2

రెండు బిగెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమాలైన వార 2, కూలీ సినిమాలు భారీ అంచనాలు మధ్య థియేటర్స్ లో అడుగుపెట్టాయి. కానీ రెండు ఒక రకమైన టాక్ తెచుకున్నాయి. రెండు సినిమాలలో కథ, కథనాలు ఆశించిన మేర లేవు. కూలీ ప్యూర్ మాస్ యాక్షన్ సినిమాగా తెరకెక్కగా వార్ 2 స్పై యాక్షన్ సినిమాగా తెరకెక్కింది. అయితే ఈ రెండు సినిమాలకు నెగిటివ్ టాక్ అంతగా పనిచేయలేదని చెప్పాలి. ఉదయం ఆటలు నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా కూడా ఫస్ట్, సెకండ్ షోలు హౌస్ ఫుల్ బోర్డ్స్ పెట్టాయి రెండు సినిమాలు. తోలి రోజు సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కూలీ డామినేషన్ చూపించింది. బుక్ మై షో లో గంటకు 34 వేల టికెట్స్ తో దూసుకెళ్ళింది. అలాగే వార్ 2 కు 32 వేలకు పైగా బుకింగ్స్ తో జోరు చూపించింది. అయితే సెకండ్ షోస్ నుండి వార్ 2 లీడ్ తీసుకుంది. నేడు రెండవ రోజు వార్ 2 గంటకు 62.44 వేల టికెట్స్ తో సెన్సేషన్ క్రియేట్ చేసింది. కూలీ 39.47 వేల బుకింగ్స్ తో డే 2 ని సాలిడ్ గా స్టార్ట్ చేసింది. మొదటి రోజు ఎన్టీఆర్ సినిమాను రజిని సినిమా డామినేట్ చేయగా రెండవ రోజు రజనీ సినిమాను ఎన్టీఆర్ సినిమా పూర్తిగా డామినేట్ చేసింది. అయితే మేజర్ కాంట్రిబ్యూషన్ హిందీ లాంగ్వేజ్ నుండి ఉండడం గమనార్హం. నేడు ఇండిపెండ్స్ డే పబ్లిక్ హాలిడే కావడంతో రెండు సినిమాలను చూసేందుకు ఆడియెన్స్ థియేటర్స్ కు క్యూ కడుతున్నారు. రాబోయే రెండు రోజులు కూడా వీకెండ్ కావడం రెండు సినిమాలకు కాస్త అడ్వాంటేజ్.



## వెంకీ, త్రివిక్రమ్ కాంబో

'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ చాలా రోజుల తర్వాత తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ గురించి అప్‌డేట్‌ని ఇచ్చాడు. తన తదుపరి చిత్రం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేయబోతున్నట్లు– ప్రకటించాడు. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ ప్రాజెక్ట్ పూజ కార్యక్రామాలు పూర్తి చేసుకుంది. వెంకటేశ్ సోదరుడు సురేష్ బాబు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు– తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ –టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్‌ను మొదలుపెట్టబోతుండగా ప్రాజెక్ట్‌కి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు– చిత్రబృందం తెలిపింది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.



## రజనీ మాస్ పవర్ తోలిరోజు వసూళ్లు అదుర్స్

సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం కూలీ, రజనీ మాస్ పవర్ తోడవడంతో మొదటి రోజు వసూళ్లు అదరగొట్టింది. మొదటి రోజు కలెక్షన్స్ పరంగా చూస్తే రజనీకాంత్ కూలీ మూవీకి ఇండియాలో రూ. 65 కోట్ల నెట్ కలెక్షన్స్ వచ్చాయి. ఇందులో తమిళ్ నుంచి రూ. 45 కోట్లు, తెలుగు నుంచి రూ. 15 కోట్లు, హిందీలో రూ. 4 కోట్లకు పైగా వచ్చినట్టు– ట్రేడ్ అంచనా వేసింది. అయితే కూలీ మేకర్స్ అయిన సన్ పిచర్స్ రూ. 151 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్టు– అఫీషియల్ గా ప్రకటించింది. ఈ వసూళ్లతో మరో రికార్డు క్రియేట్ చేసాడు రజనీ. ఇప్పటి వరకు తమిళ సినిమా చరిత్రలో మొదటి రోజు హయ్యెస్ట్ గ్రాస్ కలక్షన్స్ రాబట్టిన సినిమాగా కూలీ రికార్డ్ సొంతం చేసుకుంది. రజనీకాంత్ రికార్డ్స్ క్రియేట్ చేయడమే కాదు రికార్డ్స్ బద్దలు కొడతాడు అని తెలుపుతూ పోస్టర్ రిలీజ్ చేసారు. రజనీకాంత్, నాగార్జున, ఉపేంద్ర, అమిర్ ఖాన్, సౌబిన్ షాహిర్ లాంటి స్టార్స్ నటించిన కూలీ మొదటి రోజుతో పాటు– రెండవ రోజు కూడా భారీ స్థాయిలో అడ్వాన్స్ బుకింగ్స్ రాబడుతోంది.




## బిపాసాపై గతంలో చేసిన వ్యాఖ్యలు వైరల్

క్షమాపణలు చెప్పిన మృణాల్ ఠాకూర్

మృణాల్ ఠాకూర్ ఈ మధ్య వరుస కాంట్రవర్సీల్లో ఇరుక్కుంటోంది. మొన్ననే ధనుష్ తో డేటింగ్ అంటూ వార్తల్లోకి ఎక్కింది. అది నిజం కాదంటూ ఎట్టకేలకు క్లారిటీ– ఇచ్చింది. ఇప్పుడు ఆమె పాత వీడియోపై తెగ కాంట్రవర్సీ నడుస్తోంది. దానిపై తాజాగా క్షమాపణలు చెప్పింది. గతంలో బిపాసా బసు మీద చేసిన పాత వీడియో వైరల్ కావడంతో మృణాల్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దాంతో ఇన్ స్టాలో పోస్టు పెట్టింది మృణాల్. తాను 19 ఏళ్ల వయసులో అలా మాట్లాడానని.. అప్పుడు తెలివి తక్కువగా మాట్లాడినట్టు– ఒప్పుకుంది. అప్పుడు నాకు పెద్దగా తెలియదు. అసలైన అందం అంటే ఏంటో ఇప్పుడే నాకు తెలుస్తోంది. అది చాలా విలువైంది. మనసుతో చూసే దాంట్లోనే అందం ఉంటుంది. కంటితో కాదు. అప్పుడు తప్పుగా మాట్లాడాను అని నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. అది ఇంత పెద్ద ఇష్యూ అవుతుందని అనుకోలేదు అంటూ క్షమాపణలు చెప్పింది మృణాల్. అసలు విషయం ఏంటంటే.. మృణాల్ 19 ఏళ్ల వయసులో ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై సె–టైర్లు వేసింది. బిపాసా బసు కంటే తానే అందంగా ఉంటానని చెప్పింది. బిపాసా కండలు తిరిగిన మగవారిలాగా ఉంటు–ందని.. ఆమె కంటే తాను బెటర్ అంటూ చెప్పింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. బాలీవుడ్ సెలబ్రిటీ–లు మృణాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిపాసా కూడా ఫైర్ అయింది. దెబ్బకు మృణాల్ దిగొచ్చి సారీ చెప్పింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com

# స్పోర్ట్స్

# ధోనీపై కోపంతో ముందే రిటైర్మెంట్ ప్రకటించాలనుకున్నా

## డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు



విధ్వంసకర బ్యాట్స్‌మన్‌గా వీరేంద్ర సెహ్వాగ్ ఫేమస్. అతనికి బౌలింగ్ చేయాలంటనే మ్యాచ్ ముందు మంచి బౌలర్లు వణికిపోయేవారు. ఎందుకంటే అతను తన వికెట్‌ను సైతం పట్టించుకోకుండా మొదటి బంతి నుంచే భారీ షాట్లు కొట్టడానికి ప్రయత్నించేవాడు. అయితే చాలా సంవత్సరాల తర్వాత భారత డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఓ ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకున్నాడు. గతంలో ఎంఎస్ ధోని తనను జట్టు నుండి తీసేసినప్పుడు రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్నానని షాకింగ్ విషయాన్ని వెల్లడించాడు. సచిన్ టెండూల్కర్ సలహాతో తాను ఎలా కం బ్యాక్ చేశాడో మాజీ బ్యాటర్ వివరించాడు. యాంకర్ పద్మజిత్ తో సెహ్వాగ్ యూట్యూబ్ ఛానెల్ లో మాట్లాడుతూ.. "2007-08లో ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్ తొలి 3 మ్యాచ్‌ల తర్వాత, ఎంఎస్ ధోని నన్ను జట్టు నుండి తప్పించాడు. ఆ తర్వాత కొంతకాలం నాకు భారత జట్టులో స్థానం దొరకలేదు. అప్పుడు నేను ప్లేయింగ్ 11 లోకి రాకపోతే, వన్డే క్రికెట్ ఆడకూడదని నిర్ణయం తీసుకున్నాను' అని తెలిపాడు. ఆ తర్వాత సచిన్ దగ్గరకు వెళ్ళానని వీరేంద్ర సెహ్వాగ్ చెప్పాడు. "నేను సచిన్ టెండూల్కర్ దగ్గరకు వెళ్లి వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పాను. సచిన్ తాను సైతం 1999 నుండి 2000 వరకు అలాంటి ఇబ్బంది పడ్డానని, రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్నానని చెప్పారు. కానీ ఆ కష్టకాలం గడిచిపోయింది. భావోద్వేగంతో ఎలాంటి పెద్ద నిర్ణయాలు తీసుకోకూడదు. 1 లేదా 2 సిరీస్ ల సమయం తీసుకో.. మళ్లీ మంచి రోజులు వస్తాయి. ఆ తర్వాత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సచిన్ నాకు చెప్పారు." అని సెహ్వాగ్ ఆసక్తికర విషయం తెలిపాడు.వీరేంద్ర సెహ్వాగ్ 1999 నుండి 2013 వరకు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2007 టీ20 వరల్డ్ కప్, 2011 వన్డే ప్రపంచ కప్ నెగ్గిన భారత జట్టులో సభ్యుడు సెహ్వాగ్. 2002 ఛాంపియన్స్ ట్రోఫీని పంచుకున్న టీంలోనూ సభ్యుడు. విధ్వంసకర భారత బ్యాటర్‌గానే కాదు, ప్రపంచంలోనే బెస్ట్ డ్యాషింగ్ బ్యాటర్‌గా పేరు గాంచాడు. తన ప్రదర్శనకు 2008లో విజ్డెన్ లీడింగ్ క్రికెటర్ ఇన్ ది వరల్డ్‌గా నిలిచిన సెహ్వాగ్.. మరుసటి ఏడాది అవార్డు నిలుపుకున్న తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. %×జజ% క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో సైతం చేరాడు. 20 అక్టోబర్ 2015న అన్ని రకాల అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు సెహ్వాగ్. వన్డేల్లో రెండు డబుల్ సెంచరీలు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో రెండు ట్రిపుల్ సెంచరీ సాధించిన బ్యాటర్. ప్రపంచంలో వన్డే క్రికెట్లో డబుల్ సెంచరీ, టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ చేసిన ఇద్దరు ఆటగాళ్లలో ఒకడు. సెహ్వాగ్ తరువాత భారత్ నుంచి టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్ కరుణ్ నాయర్. సెహ్వాగ్ 104 టెస్టుల్లో.. 180 ఇన్నింగ్స్ ల్లో 49.34 సగటుతో 8,586 పరుగులు సాధించాడు. ఇందులో 23 సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 251 వన్డేల్లో 35.05 సగటు, 104.33తో 8,273 పరుగులు చేశాడు. వన్డేల్లో సెహ్వాగ్ 15 సెంచరీలు, 38 హాఫ్ సెంచరీలు చేశాడు. 19 టీ20ల్లో 145.38 స్ట్రైక్ రేట్‌తో 394 పరుగులు చేశాడు.



## కోహ్లీపై రవి శాస్త్రి ప్రశంసల జల్లు

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీపై మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ప్రశంసల జల్లు కురిపించాడు. తాను చూసిన అత్యుత్తమ కెప్టెన్, బ్యాటర్ విరాట్ కోహ్లీనేనని తెలిపాడు. అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గా కోహ్లీ అద్భుతాలు చేశాడని కొనియాడాడు. ధోనీ తర్వాత టీమిండియాను ముందుకు తీసుకెళ్లడంతో కోహ్లీదే కీలక పాత్ర అని చెప్పాడు. ఒక్క ఐసీసీ టైటిల్ గెలవకపోయినా.. సారథిగా విరాట్ కోహ్లీ అసాధారణ విజయాలు అందించాడని గుర్తు చేశాడు.విరాట్ కోహ్లీ సారథ్యంలో టీమిండియా 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్, డబ్ల్యూటీసీ 2021 ఫైనల్ చేరి తృటిలో టైటిల్ కోల్పోయింది. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక విజయాలు అందించిన భారత కెప్టెన్‌గా కోహ్లీ చరిత్రకెక్కాడు. అయితే అతని కెప్టెన్సీలో ఐసీసీ టైటిల్ గెలవకపోవడం లోటుగా మిగిలింది. ఈ కారణంతోనే సారథ్య బాధ్యతల నుంచి కోహ్లీ తప్పుకోగా.. రోహిత్ శర్మ కెప్టెన్‌గా టీ20 ప్రపంచకప్ 2024తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్ అందించాడు.తాజాగా ఓ ఇంటర్వ్యూలో విరాట్ కోహ్లీ గురించి మాట్లాడిన రవి శాస్త్రి అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. 'విరాట్ కోహ్లీ బ్యాటర్‌గా.. కెప్టెన్‌గా అద్భుతాలు చేశాడు. టీమిండియాను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాడు. టెస్ట్ ఫార్మాట్ ఐదేళ్ల పాటు టీమిండియా వరల్డ్ నెంబర్ వన్ జట్టుగా ఉందంటే దానికి కోహ్లీ పట్టుదలే కారణం. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇంగ్లండ్ పర్యటనల్లో అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. నేను చూసి అద్భుత సారథుల్లో కోహ్లీ ఒకడు. కోహ్లీతో కలిసి జట్టును నడిపించే అవకాశం నాకువచ్చింది. ధోనీ తర్వాత టీమిండియాను ముందుకు తీసుకెళ్లడంలో కోహ్లీదే కీలక పాత్ర. బ్యాటర్‌గానూ ఆధిపత్యం చెలాయించే అతని సామర్థ్యం, దూకుడుగా ఉండటం, గెలవాలనే కసి, ఆటను ముందుకు తీసుకెళ్లాలనే కోరిక అసాధారణమైనవి.ఐసీసీ టోర్నీల్లో విజేతగా నిలవనంత మాత్రాన బాధ పడక్కర్లేదు. ఇక్కడ అదృష్టం కూడా కలిసి రావాల్సిన అవసరం ఉంది. ఐసీసీ టైటిల్ గెలిచే సత్తా మా జట్టుకు ఉన్నప్పటికీ మాకు కలిసి రాలేదు. అయినప్పటికీ మేం గొప్ప క్రికెట్ ఆడాం. హెడ్ కోచ్‌గా నాకు ఎలాంటి పశ్చాత్తాపం లేదు'అని రవి శాస్త్రి చెప్పుకొచ్చాడు. బెన్ స్టోక్స్‌కు ప్రత్యర్థిగా ఆడటం తనకు ఇష్టమని రవి శాస్త్రి తెలిపాడు. ఈ తరంలో ఏ ఆటగాళ్లతో కలిసి ఆడుతారనే ప్రశ్నకు శాస్త్రి ఈ విధంగా బదులిచ్చాడు. ' బెన్ స్టోక్స్‌కు వ్యతిరేకంగా ఆడేందుకు నేను ఇష్టపడతాను. అతను ప్రపంచ స్థాయి ఆల్-రౌండర్. అతనితో పాటు చాలా మంది క్రికెటర్లు ఉన్నారు. మీరు ఆస్ట్రేలియా బౌలింగ్ యూనిట్‌ను చూస్తే - కమిన్స్, హాజిల్‌వుడ్, నాథన్ లయన్. నేను వారితో కలిసి ఎడమచేతి వాటం స్పిన్నర్‌గా ఆడి ఉండేవాడిని.'అని రవి శాస్త్రి చెప్పుకొచ్చాడు.

## 10 ఏళ్ల తర్వాత సాకారం కానున్న సంజు శాంసన్ కల

ఆసియా కప్ 2025 సమరం మొదలవడానికి రంగం సిద్ధమవుతోంది. ముఖ్యంగా ఆసియా కప్ లో అభిమానులు ఎంతగానో ఎదురుచూసే భారత్-పాకిస్తాన్ మ్యాచ్ కోసం క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈసారి సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ పోరులో భారత జట్టులో కీలక పాత్ర పోషించబోతున్న ఒక ఆటగాడి పేరు ఇప్పుడు అందరినీ ఆకర్షిస్తోంది. దాదాపు పదేళ్ల క్రితం టీ20ల్లో అడుగుపెట్టిన ఆ భారత స్టార్ ఇప్పుడు తన కెరీర్‌లో తొలిసారిగా పాకిస్తాన్‌తో తలపడనున్నాడని వార్తలు వస్తున్నాయి. అతనే కేరళ వికెట్ కీపర్ బ్యాటర్ సంజు సామ్సన్.సామ్సన్ 2015లో జింబాబ్వేపై తన టీ20 అంతర్జాతీయ కెరీర్‌ను ప్రారంభించాడు. అయితే, మొదటి కొన్ని సంవత్సరాలు అతనికి సరైన అవకాశాలు దొరకలేదు. కానీ, గత రెండు, మూడేళ్లుగా సామ్సన్ తన అద్భుతమైన ఫామ్‌తో జట్టులో స్థానం సంపాదించుకున్నాడు. ముఖ్యంగా ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా తన బ్యాటింగ్‌తో, వికెట్ కీపింగ్‌తో సత్తా చాటాడు. ఇప్పుడు ఆసియా కప్ 2025లో అతడు ఓపెనర్‌గా బరిలోకి దిగవచ్చని తెలుస్తోంది. ఈ మెగా టోర్నీలో పాకిస్తాన్‌తో అతడి తొలి మ్యాచ్ జరగబోతుండటం విశేషం. ఈ ఆసియా కప్‌లో టీమ్ ఇండియా ఓపెనింగ్ ద్వయంపై ఆసక్తికరమైన ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన యువ బ్యాటర్ అభిషేక్ శర్మతో కలిసి సామ్సన్ ఇన్నింగ్స్ ప్రారంభించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ నిర్ణయం కనుక ఖరారైతే, ఈ యువ ఓపెనింగ్ జోడీ పాకిస్తాన్ బౌలర్లకు పెద్ద సవాల్ విసిరే అవకాశం ఉంది. సామ్సన్ ఇప్పటివరకు 42 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 861 పరుగులు చేశాడు, ఇందులో మూడు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని స్ట్రైక్ రేట్ 152.38. ఒక ఓపెనర్‌గా, వికెట్ కీపర్‌గా ఒత్తిడిలో ఎలా రాణిస్తాడనేది అభిమానులందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఆసియా కప్ చరిత్రలో భారత్ అత్యంత ఆధిపత్యం ప్రదర్శించిన జట్టుగా నిలిచింది. 1984లో తొలిసారి ఈ టోర్నీని గెలుచుకున్న భారత్, ఇప్పటివరకు అత్యధికంగా 7 సార్లు (1984, 1988, 1990%-%91, 1995, 2010, 2016, 2018) టైటిల్ సాధించింది. 2016లో టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఏకైక ఆసియా కప్‌ను కూడా భారతే గెలుచుకుంది. ఈ టోర్నీలో శ్రీలంక, పాకిస్తాన్ వంటి బలమైన ప్రత్యర్థులపై భారత దిగ్గజాలు ఎన్నో మరపురాని ప్రదర్శనలు ఇచ్చారు. ఇప్పుడు సామ్సన్ కూడా అదే జాబితాలో చేరి తన ప్రతిభను నిరూపించుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# పాండ్యకు నిరాశ తప్పదా?

టీమ్ఇండియాకు వైట్ బాల్ ఫార్మాట్ కెప్టెన్?గా రోహిత్‌కు వారసుడిగా హార్దిక్ పాండ్య సరైన ఎంపిక అని గతంలో చర్చ జరిగింది. బ్యాట్, బంతితో అదరగొట్టగల సామర్థ్యం ఉన్న హార్దిక్ తదుపరి పరిమిత ఓవర్ల కెప్టెన్?గా బాధ్యతలు స్వీకరించడం ఖాయం అనిపించింది. కానీ మారిన పరిస్థితులు హార్దిక్ కెప్టెన్ ఆశలను సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఇప్పుడు రేసులో టీమ్ ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్ మన్ గిల్ వచ్చేశాడు. పరిమిత ఓవర్లలో భారత జట్టుకు నాయకత్వం వహించేందుకు ముందంజలో ఉన్నాడు. సెప్టెంబర్ 9- 28 వరకు యూఏఈ వేదికగా జరగనున్న ఆసియా కప్ నకు జట్టును ప్రకటించేందుకు టీమ్ ఇండియా సిద్ధమవుతోంది. ఈ క్రమంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో జట్టును ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్పోర్ట్స్ సైన్స్ బృందం పంపే ఆటగాళ్ల వైద్య నివేదికల ఆధారంగా జట్టును ఎంపిక చేయనున్నారు. ఇటీవలే హెర్నియా సర్జరీ చేయించుకున్న భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫిట్ నెస్?పై అప్పుడే అనుమానాలు వీడనున్నాయి. ప్రస్తుతమైతే అతడు బెంగళూరులో నెట్స్‌లో ముమ్మరంగా ప్రాక్టీసు చేస్తున్నాడు. ఒకవేళ సూర్య కుమార్ దూరమైతే ఆసియా కప్ నకు ఎవరు కెప్టెన్సీ వహిస్తారనే ఆసక్తి నెలకొంది. పాండ్యకు పగ్గాలు అప్పగిస్తారా? గిల్ వైపునకు మొగ్గు చూపుతారా? అనే ఉత్కంఠ నెలకొంది.గతేడాది శ్రీలంక పర్యటనలో సూర్యకుమార్ టీ20 కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. అప్పుడు గిల్ వైస్ కెప్టెన్. ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన సిరీస్ లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్?గా వ్యవహరించాడు. హార్దిక్ పాండ్య ట్రాక్ రికార్డ్ బాగున్నప్పటికీ అతడికి కెప్టెన్సీ పదవి ఇటీవల సిరీస్?లలో దక్కలేదు. సూర్యకుమార్ యాదవ్ పొట్టి ఫార్మాట్లో టీమ్ ఇండియాను నడిపించాడు. రోహిత్ టీ20లకు గుడ్ బై చెప్పిన తర్వాత సూర్య ఆధ్వర్యంలోనే భారత జట్టు ఎక్కువ మ్యాచ్?లను ఆడింది.పాండ్య టీ20ల్లో టీమ్ ఇండియాకు సక్సెస్ ఫుల్?గా నాయకత్వం వహించాడు. ఐపీఎల్ లోనూ బలమైన ముద్ర వేశాడు. 2022లో గుజరాత్ టైటాన్స్‌ను ఆ జట్టు తొలి సీజన్ లో టైటిల్?ను అందించాడు. 2023లో ఫైనల్?కు చేర్చాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్?కు గుడ్ బై చెప్పాడు. దీంతో టీ20 ఫార్మాట్?కు కెప్టెన్?గా హార్దిక్ పాండ్యనే బెస్ట్ ఆప్షన్ అని అందరూ భావించారు. అయితే, సెలెక్టర్లు పాండ్యా ఫిట్ నెస్‌పై సందేహాలను వ్యక్తం చేశారు. సూర్యకుమార్ యాదవ్ వైపునకు మొగ్గు చూపి టీ20 పగ్గాలు అప్పజెప్పారు.కెప్టెన్?గా సూర్య బాగానే జట్టును నడిపించాడు. సంజు శాంసన్ వంటి ప్లేయర్ల ప్రతిభను బయటకు తీసుకురావడంతో సూర్యకు ప్రశంసలు దక్కాయి. అయితే పాండ్యకు వైస్ కెప్టెన్?గా అవకాశం దక్కలేదు. గిల్, అక్షర్ ఇప్పటివరకు టీ20 ఫార్మాట్?లో వైస్ కెప్టెన్లుగా వ్యవహరించారు. టీమ్ ఇండియా హెడ్ కోచ్?గా రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. సూర్యను కెప్టెన్?గా నియమించారు. గిల్?ను వైస్ కెప్టెన్?గా పదోన్నతి కల్పించారు. గంభీర్ రాక పాండ్య అవకాశాలను మరింత తగ్గించిందనే వాదనలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం టీ20ల్లో పాండ్య ప్రదర్శన కూడా అంతంతమాత్రంగానే ఉంది. 2024 ప్రపంచ కప్ ఫైనల్ లో రాణించాడు. కెప్టెన్?గా టీమ్?ఇండియాకు 10 విజయాలు అందించాడు.టీమ్?ఇండియా యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్



అదరగొడుతున్నాడు. ఇటీవల ఇంగ్లాండ్?తో జరిగిన టెస్టు సిరీస్?లో రాణించాడు. సిరీస్ చేజారిపోకుండా సమం అయ్యేలా చూశాడు. అలాగే అదే సిరీస్?లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్?గా నిలిచాడు. గతేడాది శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్?కు వైస్ కెప్టెన్?గా ఉన్నాడు. ఇటీవలే జింబాబ్వేలో జరిగిన టీ20 సిరీస్?కు కెప్టెన్?గా వ్యవహరించాడు. 4-1తేడాతో భారత్ సిరీస్?ను గెలవడంలో కీలక పాత్ర పోషించాడు.అయితే గిల్?పై మాజీ సెలెక్టర్ దేవాంగ్ గాంధీ ప్రశంసలు కురిపించాడు. టీమ్ఇండియాకు గిల్ అన్ని ఫార్మాట్ల కెప్టెన్?గా ఉండాలని అభిప్రాయపడ్డాడు. గిల్ 2017లో విరాట్?కు ఉన్నటువంటి దూరదృష్టి ఉందని చెప్పాడు. గిల్‌ను టెస్ట్ కెప్టెన్‌గా నియమించడం ద్వారా అజిత్ అగార్కర్ గొప్ప దూరదృష్టిని చూపించాడని కొనియాడాడు. "టీ20ల్లో గిల్ నాయకత్వ పాత్ర పోషించాలి. సూర్య తర్వాత ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనే దానిపై స్పష్టమైన సందేశం ఉండాలి. 2000 నుంచి టీమ్ ఇండియా అన్ని ఫార్మాట్లకు ఒకే కెప్టెన్ ఉన్న సమయంలో ఐసీసీ ట్రోఫీలను గెలుచుకుంది. గిల్ ఒక బ్యాటర్ గా రాణిస్తున్నాడు. ఐపీఎల్?లో కెప్టెన్?గా బాధ్యతలు చేపట్టాడు" అని గాంధీ తెలిపాడు.టీ20 ఫార్మాట్?లో టీమ్?ఇండియాకు హార్దిక్ చాలా కీలకం. ఆయన అవసరం జట్టుకు చాలా ఉంది. గేమ్?ను పూర్తిగా మార్చేయగల పవర్ హిట్టర్ పాండ్య. కీలక వికెట్లు తీయగల బౌలర్. కెప్టెన్సీ పదవిని పక్కన పెట్టి ప్రస్తుతం పాండ్య తన ప్రదర్శనపై దృష్టి సారించాలి. బ్యాచ్, బంతితో రాణించి తన ఫామ్?ను నిరూపించుకోవాలి.

## రెండో వన్డేలో భారత ఏ జట్టు సంచలన విజయం

భారత ఏ మహిళా క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. టీ20 సిరీస్‌లో ఓటమి తర్వాత, వన్డే సిరీస్‌లో టీమ్ ఇండియా అద్భుతంగా పుంజుకుంది. ఆస్ట్రేలియా-ఎతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో భారత ఏ జట్టు, రెండో వన్డేలో 2 వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించి, సిరీస్‌ను కైవసం చేసుకుంది. చివరి ఓవర్‌లో ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్ బ్రిస్బేన్‌లో జరిగింది. బౌలింగ్‌లో మిన్ను మణి, బ్యాటింగ్‌లో లోయర్ ఆర్డర్ చేసిన అద్భుతమైన పోరాటం ఈ చారిత్రక విజయానికి కారణం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా-ఎ జట్టు, 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 265 పరుగులు చేసింది. ఆ జట్టు తరపున ఓపెనర్ ఎలిస్సా హీలీ 91 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా, కిమ్ గార్త్ 41 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. కానీ, ఇతర బ్యాట్స్‌మెన్ 30 పరుగుల మార్కును కూడా దాటలేకపోయారు. దీనికి ప్రధాన కారణం భారత బౌలర్ల అద్భుత ప్రదర్శన. భారత్ తరపున మిన్ను మణి తన స్పిన్‌తో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌లను తీవ్రంగా ఇబ్బంది పెట్టి 3 కీలక వికెట్లు తీసింది. సాయిమా ఠాకూర్ 2 వికెట్లు తీయగా, టిటాస్ సాధు, రాధా యాదవ్, ప్రేమ రావత్, తనుజా కన్వర్ ఒక్కో వికెట్ పడగొట్టారు. 266 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత ఏ జట్టుకు ఆరంభం అంత బాగా లేదు. ఒక దశలో 157 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్ యాస్తిక భాటియా 66 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినప్పటికీ, టాప్ ఆర్డర్‌లో ఆమెకు ఎవరూ సహకరించలేదు. కానీ, లోయర్ ఆర్డర్ నుండి అద్భుతమైన పోరాటం మొదలైంది. రాధా యాదవ్ 60 పరుగులు చేసి జట్టును నిలబెట్టగా, తనుజా కన్వర్ 50, ప్రేమ రావత్ 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచి చివరి ఓవర్‌లో జట్టుకు విజయాన్ని అందించారు.

# పరుగుల వర్షం కురిపిస్తున్న మొహమ్మద్ తహా



31 ఏళ్ల భారత బ్యాట్స్‌మన్ మహారాజా ట్రోఫీలో పరుగుల వర్షం కురిపిస్తున్నాడు. హుబ్లి టైగర్స్ తరపున ఓపెనర్‌గా ఆడే ఈ తుఫాన్ బ్యాటర్ మొదటి రెండు మ్యాచ్‌లలో బౌలర్లను చిత్తు చేసి సెంచరీలు చేశాడు. ఈ కర్ణాటక బ్యాట్స్‌మన్ పేరు మొహమ్మద్ తహా, మహారాజా ట్రోఫీలో తన బ్యాట్‌తో నిప్పులు చెరుగుతున్నాడు. ఆ జట్టు ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. మొహమ్మద్ తహా రెండింటిలోనూ సెంచరీలు చేయడం గమనార్హం. హుబ్లీ టైగర్స్ ఓపెనర్ మహ్మద్ తాహా బ్యాట్ ఆగడం లేదు. ఈ తుఫాను బ్యాటర్ జట్టు తొలి మ్యాచ్‌లో 101 పరుగులు సాధించాడు. శివమొగ్గ లయన్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో, తాహా 53 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 101 పరుగులు చేశాడు. అతను 190 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. బెంగళూరు బ్లాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పరుగులను ఛేదించే క్రమంలో తాహా మళ్ళీ 101 పరుగులు చేసినప్పుడు కూడా అదే డెడ్లీ స్టైల్ కనిపించాడు. ఈసారి అతను 54 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సర్లతో 187 స్ట్రైక్ రేట్‌తో ఈ పరుగులు చేశాడు. హుబ్లీ టైగర్స్ రెండు మ్యాచ్‌లను గెలిచింది.మొహమ్మద్ తాహా రెండు మ్యాచ్‌ల్లో 13 సిక్సర్లు, 19 ఫోర్లతో 202 పరుగులు చేశాడు. 100 కంటే ఎక్కువ సగటు, దాదాపు 190 స్ట్రైక్ రేట్‌తో స్కోరింగ్ చేస్తున్న అతను ప్రస్తుతం మహారాజా ట్రోఫీ %ఖుజూూ ు%20 లీగ్ 2025లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా మారాడు. ఆసక్తికరంగా, ఇప్పటివరకు మరే ఇతర బ్యాట్స్‌మన్ కూడా 100 పరుగులు కూడా పూర్తి చేయలేకపోయాడు. రెండవ స్థానంలో రెండు మ్యాచ్‌ల్లో 90 పరుగులు చేసిన రోహన్ పాటిల్ ఉన్నాడు.దేవదత్ పడిక్కల్ నాయకత్వంలోని హుబ్లి టైగర్స్ జట్టు ఆధిపత్యం చెక్కుచెదరకుండా ఉంది. ఆ జట్టు ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. మొదటి మ్యాచ్‌లో పరుగులను కాపాడుకుంటూ 29 పరుగుల తేడాతో గెలిచింది. రెండవ మ్యాచ్‌లో పరుగులను ఛేదిస్తూ రెండు వికెట్ల తేడాతో గెలిచింది. పాయింట్ల పట్టికలో 4 పాయింట్లతో జట్టు రెండవ స్థానంలో ఉంది. మూడు మ్యాచ్‌ల్లో 5 పాయింట్లతో మంగళూరు డ్రాగన్స్ జట్టు అగ్రస్థానంలో ఉంది. హుబ్లి టైగర్స్ తదుపరి మ్యాచ్ మంగళూరు డ్రాగన్స్‌తో జరుగుతుంది. ఈ మ్యాచ్ ఆగస్టు 15న జరుగుతుంది. ఈ మ్యాచ్ గెలవడం ద్వారా, హుబ్లి జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచే అవకాశం ఉంది.2016లో సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో కర్ణాటక తరపున సర్వీసెస్‌తో జరిగిన మ్యాచ్‌లో మొహమ్మద్ తాహా అరంగేట్రం చేశాడు. కానీ, కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. చివరిసారిగా 2017లో తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో కర్ణాటక తరపున ఆడాడు. ఇప్పటివరకు మొత్తం 22 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఈ డాషింగ్ బ్యాట్స్‌మన్ 24.60 సగటుతో 369 పరుగులు చేశాడు. అతని అత్యుత్తమ స్కోరు 47 పరుగులు నాటౌట్‌గా ఉంది. ఫస్ట్ క్లాస్‌లో, అతను 15 మ్యాచ్‌ల్లో 31.64 సగటుతో 791 పరుగులు చేశాడు. అతని పేరు మీద రెండు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఫస్ట్ క్లాస్‌లో తహా అత్యుత్తమ స్కోరు 226 పరుగులు. 13 లిస్ట్ ఎ మ్యాచ్‌ల్లో, అతను 26.66 సగటుతో 240 పరుగులు చేశాడు. అతని అత్యుత్తమ స్కోరు 47 పరుగులు.

# రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం

విజయవాడ : గత వైకాపా ప్రభుత్వం ఏపి బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. ఆ ఐదేళ్లు ఎక్కడా అభివృద్ధి జరగలేదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. తవ్వినకొద్దీ గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు, అక్రమాలు, అవకతవకలు వెలుగుచూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అవరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు.పోలీసుల గౌరవ వందనం స్వకీరించారు. అనంతరం మాట్లాడుతూ... 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. 019లో వచ్చిన ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు- రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం ÷-స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకం నుంచి సుపరిపాలన వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీలేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్-టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేసి సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థం ఇచ్చాం. పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' తీసుకొచ్చాం. రూ.10 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. దీని ద్వారా 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటివరకు 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం. ఆడబిడ్డలకు 'స్త్రీశక్తి' పేరుతో ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశపెడుతున్నాం. మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరుకు పూర్తిచేస్తాం. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ -



టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీ-న్లు తిరిగి తెరిచాం. 204 అన్న క్యాంటీ-న్లలో 5.16 కోట్ల మందికి రూ.5కే కడుపు నింపుతున్నాం. ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్‌లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు- అందించాం. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం. అడవితల్లి బాటలో' ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని నిర్ణయించాం. గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలి. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం. బనకచర్లతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. ప్రకాశం జిల్లాను కరవు నుంచి బయటపడేసే వెలుగొండకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జులై నాటికి సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం అన్నారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించాం. రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటివరకు 9 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టు-బడులను ఆమోదించాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టు-బడులకు ముందుకొచ్చాయి. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టు-కుని మద్యం పాలసీ రూపొందించాం. నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నాం. ప్రజా పాలనలో సాంకేతికతను విస్తృతం చేశాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 పౌర సేవలు అందిస్తున్నాం. ప్రధాని మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ' అని చంద్రబాబు తెలిపారు. ఇక, 2024లో ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారు.. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు... సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం.. 5 సంతకాలతో ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజునే ప్రజా సేవలో ఉన్నాం.. సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చాం అన్నారు సీఎం చంద్రబాబు.. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గిస్తే మేం తిరిగి 34 శాతానికి పెంచడానికి కృషి చేస్తున్నాం. బీసీల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, బీసీల ఇళ్లపై 3 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు-కు రూ.98,000 సబ్సిడీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు- కల్పించాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మేనిఫెస్టోలో చెప్పినట్లు- కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తున్నాం.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి 259 కోట్లు- అందించాం.. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్ కి నెలకు 200 యూనిట్లు-, పవర్లూమ్స్ 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. చేనేత ఉత్పత్తులకు జీఎస్టీ 5 శాతం రీయింబర్స్మెంట్ ఇస్తున్నాం. నేతన్న భరోసా కింద చేనేత కుటు-ంబానికి ఏడాదికి రూ.25 వేలు సాయంగా ఇస్తాం. వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో 10 శాతం కేటాయిస్తాం. కురబలకు, యాదవులకు సబ్సిడీలో గొర్రెలు, మేకలు, పశువులు అందించి ఉపాధి కల్పిస్తాం. ఆర్థికంగా వెనుకబడిన ఎంబీసీలకు, అన్ని వర్గాల బీసీలకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసి ఆర్థికంగా పైకి తెస్తాం. ఎస్సీల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం అన్నారు చంద్రబాబు.. గత ప్రభుత్వంలో వేధింపులకు గురైన ఎస్సీ వర్గానికి అండగా నిలిచాం.. వారి హక్కులు కాపాడుతూ... వారి నిధులు వారికే ఖర్చు చేస్తున్నాం. ఎస్సీల సంక్షేమం కోసం గత బడ్జెట్లో రూ.20,281 కోట్లు- కేటాయించాం అన్నారు చంద్రబాబు.. ఎస్సీ సామాజిక వర్గాల్లో అంతరాలు తగ్గించేలా... ఏ వర్గాన్ని నొప్పించకుండా ఏ ఒక్కరూ నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం. సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు- చేసి విద్యుత్ ఇస్తాం. ఆదాయ మార్గాన్ని చూపిస్తాం అన్నారు.. ఇక, ఆశావర్కర్ల పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాం. 43 వేల మంది ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ- గరిష్టంగా రూ.1.50 లక్షలు పొందేలా చేశాం.. చౌక దుకాణాల ద్వారా ఎప్పుడు కావాలన్నా రేషన్ సరుకుల్ని తీసుకునా వీలు కల్పించాం. ఃఉ÷ఖ వాహనాల రద్దుతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ మాఫియాకు అడ్డుకట్ట వేశాం. 18 లక్షల మంది వృద్ధులు, దివ్యాంగులకు ప్రతీ నెలా 26వ తేదీ నుండి రేషన్ ఇంటి వద్ద అందిస్తున్నాం. 2029 నాటికి అందరికీ సొంతిల్లు కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు-, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలం ఉచితంగా ఇస్తాం.. పూర్తయిన 3 లక్షల ఇళ్లు త్వరలో లబ్దిదారులకు అందిస్తాం. మరో 6 లక్ష ఇళ్లను వచ్చే ఏడాది మార్చి నాటికి లబ్ధిదారులకు అప్పగిస్తాం. వ్యవసాయంలో సాగు ఖర్చు తగ్గాలి... రైతుల ఆదాయం పెరగాలి ఆ సంకల్పంతో పనిచేస్తున్నాం అన్నారు.. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణం. డిమాండ్ ఉన్న పంటల సాగు జరగాలి. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి... ప్రకృతి సాగు దిశగా రైతు అడుగెయ్యాలని సూచించారు చంద్రబాబు. ఆర్గానిక్ ఉత్పత్తులతో ఆరోగ్యం కాపాడుకుందాం. ప్రపంచ మార్కెట్లకు ఆర్గానిక్ పంటలను ఎగుమతి చేసి ఆర్థికంగా బలపడదాం.. ఆర్థికంగా కష్టాలున్నా రైతును బలోపేతం చేసేందుకు 'అన్నదాత సుఖీభా పీఎం కిసాన్' ప్రారంభించాం. ధాన్యం కొనుగోలు చేసి రూ.13,584 రైతులకు 24 గంటల్లోనే చెల్లించాం. గత ప్రభుత్వం నిలిపేసిన డ్రిప్ సబ్సిడీలు, యాంత్రీకరణ సబ్సిడీలు ఈ ప్రారంభించాం. సాగులో సాంకేతికతను తీసుకువచ్చాం. ఖర్చు తగ్గేలా డ్రోన్ - టె-క్నాలజీ, శాటిలైట్ సేవలను వ్యవసాయా వినియోగిస్తున్నాం. అవేర్ ద్వారా వాతావరణ పరిస్థితులపై రైతులను అప్ర చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు- సంపన్నులను కూడా భాగస్వాములు చేయడం ద్వారా పేదరికాన్ని పోగొట్టాలనే ఆశయంతో పనిచేస్తున్నాం. ఇందుకోసం పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్ కార్యక్రమాన్ని చేపట్టాం అని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. మహిళలను సోషల్ మీడియాలో వేధించేవారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు సీఎం.

# మహిళలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం

### ఉచితబస్సు ప్రయాణంపై పవన్ కళ్యాణ్

విజయవాడ,ఆగస్ట్15 : ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా విజయవాడలో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం, స్వేచ్ఛ లభిస్తాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 8,450 బస్సులు సిద్ధం చేసినట్టు- చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామన్నారు. అన్ని రకాల అవరోధాలను అధిగమించి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందన్నారు. బలమైన అకుంఠిత దీక్ష ఉన్న వ్యక్తి సీఎం చంద్రబాబు.. మన రాష్ట్ర ఆడపడుచులకు ప్రత్యేక ధన్యవాదాలు.. కూటమి ప్రభుత్వం నేటి నుంచి మహిళలకు, బాలికలకు, ట్రాన్స్ జెండర్ల కోసం ఈ పథకం అమలు చేస్తోంది.. కనీసం రూ. 2000 కోట్లు- ఏడాదికి ఖర్చు చేసి ఈ పథకం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 8, 458 బస్సులు ఉచిత ప్రయాణానికి అందుబాటులో ఉంటాయి.. నిర్ణీత ఐడీ చూపించి 5 రకాల బస్సులలో స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్నామని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. ప్రతీ బస్సులోనూ సీసీ కెమెరాలు, బాడీ వార్న్ కెమెరాలు కూడా ఏర్పాటు- చేశామని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. ఉండవల్లి నుంచి వస్తుంటే మహిళలతో మాట్లాడుతుంటే రూ. 1500 నుంచి 2 వేల రూపాయల వరకూ పొదుపు అవుతుందని చెపుతున్నారు.. పథకాలు ముందుకు తీసుకెళ్ళడానికి మాపై ప్రజలు పెట్టిన భరోసా కారణం.. ఆ భరోసానే ఇవాళ ఉచిత బస్సు ప్రయాణం తెచ్చింది.. వైజాగ్ స్టీల్ ప్లాంట్, అమరావతికి నిధులు రావడానికి మార్గ నిర్దేశకత్వర చేసిన మోడీ, చంద్రబాబుకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని డిప్యూటీ- సీఎం పవన్ పేర్కొన్నారు.

# ఉక్రెయిన్ యుద్ధం ఆపితేనే రష్యాతో వాణిజ్యం

### పుతిన్‌తో భేటీకి ముందు ట్రంప్ కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్,ఆగస్ట్15 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలాస్కా వేదికగా భేటీ-కానున్నారు. సమావేశం కోసం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే వరకు రష్యాతో వ్యాపారాలు చేయబోమని స్పష్టం చేశారు. సమావేశానికి పుతిన్ కొంతమంది రష్యా వ్యాపారులను వెంటతీసుకొస్తున్నట్లు- తెలిసింది. వాళ్లు అమెరికాతో వ్యాపారం చేయాలని భావిస్తున్నారు. ఇది చాలా మంచి విషయం. అయితే, ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలికిన తర్వాతే వ్యాపారాల గురించి చర్చలుంటాయి. చర్చలు సాఫీగా సాగనిస్తే తప్పకుండా పురోగతి ఉంటు-ంది. లేదంటే చర్చలు తొందరగా ముగుస్తాయి. మేమిద్దరం చాలాకాలంగా రాజకీయాల్లో ఉన్నాం. ప్రస్తుతం దేశాధ్యక్షులుగా కొనసాగుతున్నాం. ఈ చర్చల ద్వారా కచ్చితంగా మంచి ఫలితాలు ఉంటాయని భావిస్తున్నా అని ట్రంప్ అన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రస్తుతం మగడాన్‌లో స్థానిక ప్రభుత్వాధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మాస్కో నుంచి మగడాన్‌కి 8 గంటలు విమానంలో ప్రయాణించాల్సి ఉంటు-ంది. అక్కడి నుంచి అలాస్కాకు మరో నాలుగు గంటల సమయం పడుతుంది. -టైమ్ జోన్ వల్ల పుతిన్ రెండుసార్లు శుక్రవారంలోనే ఉండనున్నారు. ప్రస్తుతం మగడాన్‌లో శుక్రవారం సాయంత్రం 6 గంటలు అవుతుండగా.. అలాస్కాలో శుక్రవారం ఉదయం 7 గంటలు అవుతోంది. ట్రంప్-పుతిన్ భేటీ-పై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మరోసారి స్పందించారు. 'ఇది యుద్ధాన్ని ముగించాల్సిన సమయం. దీనికి అవసరమైన చర్యలను రష్యా చేపడుతుందని భావిస్తున్నాం.

# అన్ని రంగాల్లో కర్నూలను అగ్రగామిగా నిలుపుతా

### పరిశ్రమలు పెట్టేందుకు అనేక సంస్థలు రాక

### పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఎగరవేసిన భరత్

కర్నూలు,ఆగస్ట్15 : కర్నూలు జిల్లాను అగ్రగామిగా అన్ని రంగాల్లో నిలిపేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. జిల్లాలో గతంలో ఆగిపోయిన ఆర్డీఎస్ వేదవతి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల అనుమతులు జారీ చేసింది అన్నారు. త్వరలోనే ప్రాజెక్టు పనులను కూడా చేపడతామని పేర్కొన్నారు. ఓర్వకల్ పారిశ్రామికవాడలో రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలు ఇక్కడ పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. శుక్రవారం కర్నూల్ నగరంలోని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి టీజీ భరత్ జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటీ- ల్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పాల్గొన్నారు. తొలుత మంత్రి టీజీ భరత్ పరేడ్ మైదానంలో ఏర్పాటు-చేసిన జాతీయ జెండాను ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలని నెరవేరుస్తూ రాష్ట్ర మహిళలకు ఉచిత బస సౌకర్యం కల్పిస్తూ, స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఏడాదికి 15 శాతం వృద్ధి సాధన సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 విజన్ ఎ÷-లాన్ ను రూపొందించిందన్నారు. పెన్షన్ పొందుతూ భర్త మరణించిన 3 వేల 502 మంది వితంతువులకు కొత్త పెన్షన్లు మంజూరు చేశామన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక వాడలో రూ.285 కోట్లు- పెట్టు-బడితో సిగాచీ ఇండస్ట్రీస్, రూ.1,286 కోట్లు- పెట్టు-బడితో ప్యూర్ ఎనర్జీ, రూ.1,622 కోట్ల పెట్టు-బడితో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ కంపెనీల ఏర్పాటు-కు వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. అలాగే రూ.7,000 కోట్లు- పెట్టుబడితో డ్రోన్ కార్పొరేషన్, రూ.7,000 కోట్ల పెట్టు-బడితో అగస్త్య సోలార్, రూ.1,000 కోట్లు- పెట్టు-బడితో ఈ-మొబిలిటీ- బ్యాటరీ కంపెనీ, రూ.1,057.92 కోట్లు- పెట్టుబడితో సెన్సోరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, రూ.1,500 కోట్లు- పెట్టు-బడితో సిగాచి ఇండస్ట్రీ కంపెనీలు త్వరలో ఏర్పాటు- కానున్నాయన్నారు. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా చేసేందుకు రూ.428 కోట్లతో పైప్ లైన్ నిర్మాణం జరుగుతోందన్నారు. 60 కి.మీ పొడవుతో దూపాడు బేతంచర్ల రైల్వే లైన్ ఏర్పాటు-కు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువను 3850 క్యూసెక్కుల సామర్థ్యానికి వెడల్పు చేసేందుకు వంద రోజుల్లో విస్తరణ పనులను పూర్తి చేసి నీటిని విడుదల చేశామన్నారు. 12 పంపులతో 3850 క్యూసెక్కుల నీటిని తీసుకోవడానికి వీలు కలిగిందన్నారు. జిల్లాలోని 1411 ప్రభుత్వ పాఠశాలలకు కాంపోనెంట్ గ్రాంట్ కింద రూ. 3.10 కోట్లు-, 137 స్కూల్ కాంప్లెక్స్ లకు రూ.39.32 లక్షల గ్రాంట్ మంజూరు అయ్యిందన్నారు. కొత్తగా 12 కెజిబివి పాఠశాలలను ఏర్పాటు- చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం కింద మొదటి విడతలో జిల్లాలో 2,73,452 మంది రైతులకు రూ.183 కోట్లు- జమ చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ నిధులతో రూ.9.41 కోట్లతో 4225 ఫారంపాండ్లు, రూ.11.69 కోట్లతో 963 గోకులంలు, 400 పశువుల తొట్లు- నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. చిన్న,సన్న కారు రైతులకు ఆదాయం పెంపొందించేందుకు ఈ ఆర్థిక సంవత్సరంలో 5 వేల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపట్టమన్నారు. గృహ నిర్మాణం కింద ఎస్సీ, బీసీ ఇళ్ల నిర్మాణ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు చొప్పున అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.7.90 కోట్లు- మంజూరు చేసిందన్నారు. బీసీ సంక్షేమంలో భాగంగా రూ.86 లక్షలతో 26 బిసి వసతి గృహాలలో 100 శాతం మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం మండల కేంద్రాల్లో కొత్తగా మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాలలను ఏర్పాటు- చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో 3.62 లక్షల మంది పిల్లలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం రూ.60 కోట్లతో ఐపి బ్లాక్ నిర్మాణం జరుగుతున్నాయన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.క్యాష్ ప్రైజ్ లో భాగంగా -ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, బి క్యాంప్, కర్నూలు వారికి మొదటి ప్రైజ్ కింద 25 వేల రూపాయలు, కెజిబివి, కృష్ణగిరి కి రెండవ ప్రైజ్ కింద 20 వేల రూపాయలు, సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకి 3 వ ప్రైజ్ కింద 15 వేల రూపాయలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల, దిన్నెదేవరపాడు కి 4 వ ప్రైజ్ కింద 10 వేల రూపాయల చెక్కును విద్యార్థులకు మంత్రి టీజీ భరత్ అందజేశారు.. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతిని ప్రదర్శించిన శకటాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

# ఎందరో త్యాగమూర్తుల పోరాటమే స్వాతంత్ర్యం: బాలకృష్ణ

హిందూపురం,ఆగస్ట్15 : హిందూపురం లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం ఈరోజు ఊపిరి పీల్చుకుంటున్నామంటే ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితమే మనకి స్వాతంత్ర్యం వచ్చింది అన్నారు.. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం.. అందులో పూజారిగా మాత్రమే నేను వ్యవహరిస్తాను. గతంలో మా నాన్న ఎన్టీఆర్ ఇక్కడి నుంచి ప్రాతినిథ్యం వహించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తాను. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాను అన్నారు. ఇక, హిందూపురాన్ని అభివృద్ధి చేస్తాము. ఈ నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించమని కేంద్ర మంత్రులతో మాట్లాడడం జరిగిందని ఆయన అన్నారు. అటు- సినిమా రంగంలోనూ, రాజకీయంగానూ ప్రజల ఆశీస్సులు తనకు శ్రీరామరక్ష అని బాలకృష్ణ అన్నారు.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్

### హామీలన్నీ అమలు చేస్తున్నాం

### ఆడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు

### ఉచిత బస్సుతో మహిళలు ఎక్కడైనా ప్రయాణించే వీలు

### స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సింఎం చంద్రబాబు

విజయవాడ,ఆగస్ట్15 : 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చింది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించే ముందు మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రమే తమ లక్ష్యమన్నారు. ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు మంచి చేశామనే తృప్తి కలుగుతోందన్నారు. రాష్ట్రమంతా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ఈ పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం దూసుకెళ్తామన్నారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు- నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం. మహిళా సాధికారిత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలు ఏర్పాటు- చేశాం. ఆర్టీసీ కండక్టర్లుగా తొలుత మహిళలను తీసుకున్నది మేమే. మహిళలు త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుంది. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించామని సీఎం చంద్రబాబు అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆలయ దర్శనం.. ఇలా ఏ పనిమీద అయినా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే స్త్రీశక్తి పథకం ఇవాళ్టి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. స్త్రీశక్తి పథకం..పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి కుటు-ంబాలకు ఆర్థికంగా మేలు చేయనుంది. నిత్యం ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బస్సుల్లో రాకపోకలు జరిపే మహిళలకు ఇకపై ఛార్జీల భారం ఉండదు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుకునే విద్యార్థినులు బస్ పాస్‌లు కొనాల్సిన అవసరం లేకుండానే బస్సుల్లో రాకపోకలు సాగించవచ్చు. మహిళా రైతులు, వ్యాపారులు, కూలీ చేసుకునేవారు.. తమ గ్రామాల నుంచి దగ్గరలోని పట్టణాలకు ఉచితంగా ప్రయాణించడం ద్వారా ఛార్జీల రూపంలో ఖర్చు మిగులుతుంది. తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకాతిరుమల, శ్రీకాళహస్తి. విజయవాడ కనకదుర్గమ్మ వంటి ప్రధాన ఆలయాలకు వెళ్లాలనుకున్నా బస్‌ఛార్జీల భారం కారణంగా వెళ్లలేనివారే అధికం. ఇకపై ఇటు-వంటి కుటు-ంబాల్లో మహిళలకు బస్‌ఛార్జీల భారం లేకపోవడంతో.. తక్కువ ఖర్చుతో ఆలయాలకు వెళ్లివచ్చేందుకు అవకాశం ఏర్పడుతోంది. మొత్తంగా స్త్రీశక్తి పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు సగటున రూ.4 వేల వరకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అంచనా. ఐదు రకాల బస్సుల్లో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అమల్లోకి వస్తుంది. అప్పటి నుంచి మహిళలకు జీరో ఫేర్ టికెట్లు- జారీచేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్లపై స్త్రీశక్తి పథకం అని ఉంటుంది. ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు.. ప్రయాణ ఛార్జీ ఎంతో ఉంటుంది. ఆ సొమ్మును ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని.. ప్రయాణికురాలు చెల్లించాల్సింది సున్నా అని ఉంటుంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ- ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# మాదాపూర్‌లో ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టురట్టు

### ఆంధ్రాకు చెందిన తల్లీ కొడుకుల అరెస్ట్

హైదరాబాద్,ఆగస్ట్15 : డాక్టర్ నమ్రత తరహాలోనే మరో ఆస్పత్రి గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫెర్టిలిటీ- కేంద్రాల గుట్టు-రట్టయింది. మాదాపూర్‌లోని రెండు ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు- పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే ఫెర్టిలిటీ- కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెద్దుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు- సమాచారం. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.